1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిశీలన



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది నుండి అడిషనల్ ఎస్పీ కేఆర్కే.ప్రసాద్‌రావు అర్జీలను స్వీకరించారు. నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

జీవో 46ను వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి డాక్టర్ ముల్లు గౌతంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం జీవో 46 ను తీసుకురావడం వలన గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. కానిస్టేబుల్ ఉద్యోగాలలో ఈ జీవో అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివలన 53శాతం హైదరాబాదు ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కేవలం 47శాతం మాత్రమే గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు అవకాశం ఉంటుందని తెలిపారు. తక్కువ మార్కులు వచ్చిన హైదరాబాద్ వారికి ఉద్యోగాలు వస్తున్నాయని ఎక్కువ మార్కులు వచ్చిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం లేదన్నారు. 130 మార్కులు సాధించిన గ్రామీణ అభ్యర్థులకు ఉద్యోగాలు రావడం లేదని వాపోయారు తక్షణమే జీవో 46ను రద్దుచేసి గతంలో మాదిరిగానే కానిస్టేబుల భర్తీ ని చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉచిత విద్యుత్‌కై పోరాడుదాం

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిరుపేద దళితులకు గృహ అవసరాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌కై పోరాడదామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవనంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 342 జీవో ప్రకారంగా 100 యూనిట్ల విద్యుత్తు ఇవ్వాలని ఉన్నప్పటికీ అమలు కావడం లేదని, సబ్సిడీలు ఇవ్వడం లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి దళిత కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు కోసం ఈనెల 5 నుండి 24 తేదీ వరకు సర్వేలు నిర్వహించి 25 న విద్యుత్




ఏఈ ఆఫీస్‌ల ముందు ధర్నాలు నిర్వహించి దరఖాస్తులు పెట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 29వ తేదీన జిల్లా ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలియజేశారు. భూస్వాములకు, పెట్టుబడిదారులకు కార్పొరేట్ ఉద్యోగస్తులకు భూములు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్యుత్తు మోటార్లకు కరెంటు ఇస్తున్నప్పుడు దళితుల గృహాలకు, సెంటు భూమిలేని పేదలకు గృహాలకు ఉచితంగా కరెంటు ఇస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఉచిత విద్యుత్తు అమలు చేయాలని కోరారు. ఈనెల 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత గృహాలకు ఉచిత విద్యుత్తు పై సదస్సు జరుగుతున్నట్లు తెలియజేశారు. ఈనెల 15న సోషల్ వెల్ఫేర్ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమీడాల పరుష రాములు, జిట్టా నగేష్, జిల్లా ఆఫీసు బేరర్స్ గాదే నరసింహ, బొల్లు రవీందర్, పెరికే విజయ్ కుమార్, కోడి రెక్క మల్లన్న, జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున, తక్కెళ్ళపల్లి శ్యామ్, అంజి బాబు, చిట్యాల రాజు, నల్ల రామస్వామి, మేడి వెంకటయ్య, పర్వతం శివలింగం, పులిజాల వెంకటయ్య, మండల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గురుదేవోభవ.....!

- జ్ఞానం అందించే వారే గురువు
- సర్వేపల్లి సేవలు ఆదర్శం
- నేడు టీచర్స్ డే

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ సమాజానికి ఉపాధ్యాయులు చేసే సేవ వెలకట్టలేనిది.. వారి సేవలను గౌరవించేందుకు ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం. కనిపెంచిన తల్లిదండ్రుల రుణమైనా తీర్చుకోవచ్చు కానీ.. విద్యా బుద్ధులు నేర్పిన గురువుల రుణం మాత్రం ఏం చేసినా తీర్చుకోలేమంటారు పెద్దలు. ఎందుకంటే గురువు అంత గొప్పవాడు కాబట్టి. 'గు' అనే అక్షరం చీకటిని సూచిస్తుంటే..'రు'అనే అక్షరం వెలుగును సూచిస్తుంది. అంటే విద్యార్థుల్లో ఉండే చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి వెలుగు అనే జ్ఞానాన్ని ప్రసాదించే వాడే గురువు అని అర్థం. ఇలాంటి గొప్ప వృత్తికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవ ఎన్నో తరాలకు ఆదర్శం. అందుకే ఆయన పుట్టిన రోజునే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. సెప్టెంబర్ 5వ తేదీనాడే ఒక గొప్ప ఉపాధ్యాయుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి. ఈయనకు విద్యంటే చాలా ఇష్టం. ఈయన సుప్రసిద్ధ దౌత్యవేత్తగా, పండితుడిగా, భారత రాష్ట్రపతిగా అన్నింటికీ మించి ఒక ఉపాధ్యాయుడిగా పేరు ప్రఖ్యాతలు పొందారు. అయితే ఈయన పుట్టిన రోజును సెలబ్రేట్ చేయడానికి విద్యార్థులు, స్నేహితులు కొందరు సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను సంప్రదిస్తారు. అప్పుడు రాధాకృష్ణన్ ఇలా అన్నారట.. "నా పుట్టినరోజును విడిగా జరుపుకోవడానికి బదులుగా.. సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటే నేను సంతోషిస్తాను" అని. ఇక అప్పటి నుంచి సెప్టెంబర్ 5వ తేదీని భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. 1965వ సంవత్సరంలో డాక్టర్ ఎస్.రాధాకృష్ణన్‌కు చెందిన కొంతమంది విద్యార్థులు.. ఆ గొప్ప గురువుకు గౌరవించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ సభలో డాక్టర్ రాధాకృష్ణన్ తన ప్రసంగంలో తన జన్మదిన వేడుకల గురించి ఒక విషయాన్ని తెలిపారు. భారతదేశంలో ఉండే ఇతర గొప్ప గొప్ప ఉపాధ్యాయులకు నివాళులర్పించడం ద్వారా తన జయంతిని 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరుపుకోవాలని కోరారట. దాంతో 1967 సంవత్సరం నుంచి సెప్టెంబర్ 5వ తేదీని నేటి వరకు ఉపాధ్యాయ దినోత్సవంగానే జరుపుకుంటున్నారు. డాక్టర్ రాధాకృష్ణన్ గురించి మనం చెప్పుకోవడానికి ఎన్నో గొప్ప గొప్ప విషయాలున్నాయి. ఇతను మన దేశానికి ఎన్నోహోదాల్లో ఉండి సేవలందించాడు. అన్నింటికీ మించి ఇతను ఓ గొప్ప గురువు . ఇతని నుంచి మనమందరం ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చు. డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఒక గొప్ప తత్వవేత్త, గొప్ప విద్యావేత్తగ, గొప్ప మానవతావాది కూడా. ఈయన రాష్ట్రపతిగా ఉంటూ భారతదేశానికి ఎంతో సేవ చేశారు. ఇక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం అంటే ఉపాధ్యాయ దినోత్సవం రోజున భారతదేశం అంతటా విద్యార్థులు.. తమ ఉపాధ్యాయులను గౌరవించి వారి గురించి ఉపన్యాసాలు చెబుతారు.

టెట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టెట్-2023 (టీచర్‌టెస్ట్) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధితశాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15 న టెట్ పరీక్ష కొనసాగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:00 గంటల వరకు మొదటి సెషన్ లో జరిగే పేపర్-1 పరీక్షకు జిల్లాలో 12,423 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రెండవ సెషన్‌లో మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పేపర్-2 పరీక్షకు 11,399 మంది హాజరుకానుండగా, అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోనీ వివిధ ప్రాంతాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినందున గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులు ఉదయం జరిగే పేపర్-1 పరీక్షకు ఉదయం 9-15



గంటలకు, మధ్యాహ్నం జరిగే పేపర్-2 పరీక్షకు 2-15 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన కోరారు. పరీక్షా కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్, మైక్రోఫోన్, ఇతర ఎలక్ట్రికల్ గాడ్జెట్ల కు అనుమతి లేదు. ఈ విషయాన్ని అభ్యర్థులు గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ డిఎంకు సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. పోలీస్ శాఖకు సంబంధించిన బందోబస్తును అడిషనల్ ఎస్పీ ద్వారా పర్యవేక్షించాలన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద విధిగా ఫస్ట్ అయిడ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మునిసిపల్, పంచాయతీ సిబ్బంది చేత పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్ష సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుండి అభ్యర్థులు హాజరవుతున్ననందున ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇన్విజిలేటర్‌లు, ఆర్డీవో లు, పోలీస్, సంభందిత శాఖల అధికారులతో తదుపరి సమావేశం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టరు ను ఆదేశించారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యా శాఖ అధికారి నీ సంప్రదించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపర్ల పంపిణీకి తగిన రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, జె. శ్రీనివాస్, ఆర్డీవో లు చెన్నయ్య రవి, శ్రీరాములు, జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత వృత్తిరక్షణ కోసం ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి

- రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో చేనేత వృత్తి వస్త్ర పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 3వ మహాసభలు సోమవారం స్థానిక పద్మశాలి భవన్ బొట్టుగూడలో నిర్వహించారు. ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగం తర్వాత దేశంలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత వస్త్ర పరిశ్రమ చేనేత కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత హ్యాండ్లూమ్ బోర్డ్, పవర్లూమ్ బోర్డ్, హస్తకళల బోర్డులు రద్దుచేసి జీఎస్టీని తీసుకొచ్చి చేనేత వృత్తిని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేనేత కార్మికుల ఆదుకుంటామని రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నీటి మీద రాతలుగా మారిందని అన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలను తెలంగాణ ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో నిర్వహించలేదన్నారు. చేనేత వృత్తి రక్షణ కోసం కేటీఆర్ ప్రకటించిన పథకాలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ చేతి వృత్తుదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ అన్ని రకాల చేతివృత్తుల రక్షణకై ఈ ప్రభుత్వాన్ని అనుసరిస్తున్న వృత్తిదారుల వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహాసభలో 33 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందగట్ల గణేష్, ప్రధాన కార్యదర్శిగా గంజి మురళీధర్, ఉపాధ్యక్షులుగా మిరియాల అశోక్, సింగం శివ, చెరుకు సైదులు, సహాయ కార్యదర్శిగా కర్నాటి వెంకటేశం, కర్నాటి శ్రీరంగం, కర్నాటి బిక్షం, నామిని ప్రభాకర్ తదితరులు ఎన్నికయ్యారు.

ఉద్యోగ భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను రోజురోజుకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డివిరుస్తున్నారన్నారు. అధిక ధరలను తగ్గించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఏఎంఆర్పీ, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో తీవ్ర కరువు ఛాయలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోసిన నారుమల్లు ఎండిపోతున్నాయని, సాగు చేయడానికి నీరు లేకపోవడంతో నాట్ చేయడానికి పొలాలు దున్న లేకపోతున్నారని తెలిపారు. రైతుల ఆందోళన దృష్టిలో ఉంచుకొని వెంటనే నీటి విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల నాయకులు వేముల లింగస్వామి, పగడాల కాంతయ్య, సాగర్ల మల్లేష్, యాసరాని వీరయ్య, కొంక రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఓరుగంటి రాములుకు నివాళులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బీజేపీ సీనియర్ నాయకుడు ఓరుగంటి రాములు ఈ నెల 2వ తేదీన నల్లగొండలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే. ఆయన కూతురు విదేశాల్లో ఉండడంతో ఆమె రాక కోసం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచి ఆయన అంత్యక్రియలు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఓరుగంటి రాములు మృత దేహానికి సోమవారం నివాళులర్పించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన నివాసానికి వెళ్లి



కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి పాడేమోశారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సీనియర్ నాయకుడిని కోల్పోయిందని ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కౌన్సిలర్ గా పని చేయడంతో పాటు పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆయన పాడే మోశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, నల్లగొండ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర నాయకులు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, చింతా సాంబమూర్తి, జిల్లా ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్‌రావు, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య, కనుమంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు ,వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

11 నుండి అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని, తదితర డిమాండ్ల సాధనకు ఈనెల 11 నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ మండల తహసిల్దార్ పీ. శ్రీనివాస్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి అనేక రూపాలలో ఆందోళన నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలపై పరిష్కారానికి చొరవ చూపాలని, లేని యెడల ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకి వెళ్తున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే. విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి, ప్రకృతాంబ, మణిరూప, రత్నకుమారి, ప్రమీల ,వాణి నాగమణి, యాదమ్మ, సముద్రమ్మ, జ్యోతి, సరితా, సునీత తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ సిబ్బంది సోమవారం తాసిల్దార్ హరిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బొందు పార్వతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రమీల, స్వరాజ్యం, అరుణ, నాగమణి, శారద, విజయ, రషీద, జూలకంటి మల్లేశ్వరి, సుజాత, రాణి, భద్రమ్మ, మంగమ్మ, రషీద, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అంగన్‌వాడీ సిబ్బందిని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, అంగన్ వాడి సహాయకులు ఈనెల 11 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు స్థానిక తహసిల్దార్ బీ.పద్మకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.లక్ష్మి, పీ.రమాదేవి, ఉడంగి లక్ష్మి, వేముల లక్ష్మి, భాగ్యమ్మ, కనకదుర్గ, శంకరమ్మ, పీ.జ్యోతి ఉన్నారు.

భూఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలి

- భాధితుల ఆవేదన

నవతెలంగాణ-మిర్యాలగూడ



తమ భూమి ఆక్రమణ దారులతో పాటు వారికి వత్తాసు పలుకుతున్న పోలిసుల నుంచి రక్షణ కల్పించాలని రైతు చింతల మట్టయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సోమవారం మిర్యాలగూడ ప్రెస్ క్లబ్‌లో తన తల్లితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిపురారం మండలం రాగడప గ్రామం సర్వే నెంబర్ 313/1/1 లో మూడు ఎకరాల భూమి తనకు వారసత్వంగా వచ్చిందన్నారు. ఉపాధికోసం తమ వేరే ఊళ్ళో నివసిస్తున్నడగా ఇదే అదునుగా సుంకరబోయిన సైదయ్య, రేణుక లు తప్పుడు ప్రోసీడింగ్స్ ద్వారా తమ పేర్ల మీద రికార్డులు మార్చుకున్నట్లు ఆరోపించారు. విషయాన్నీ రెవెన్యూ అధికారులు గుర్తించి తమ భూమి సాగుచేసుకోమని సూచించగా తాము సాగు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వివాదం కోర్టు పరిధిలో ఉప్పటికి త్రిపురారం పోలీసులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. తమ పంట పొలం ధ్వసం చేసి తనపై, తన తల్లి పై దాడి చేసి కొట్టి గాయపర్చిన న వారిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, తమ పై మాత్రం కేసులు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నట్లు వాపోయారు.ముఖ్యంగా ఎ ఎసై రాములు తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడు అంటూ వాపోయారు. ఇప్పటికైనా పోలీసుల వేధింపులు అపి తమకు న్యాయం చేయాలని, ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి తమ భూమిని తమ ఇప్పించాలని కోరారు.

మిగిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

నవతెలంగాణ-హాలియా

ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 44 మహాసభలు హాలియా ఉద్యోగ విశ్రాంతిభవంలో సోమవారం ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధ్యయనం పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రయం, ప్రజాస్వామ్యం సోషలిజం



లక్ష్యాలతో 1970 ఏర్పడ నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యలపై రాజిలేని పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆశిస్తున్నా విద్యా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ నిలిచిందన్నారు. శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ మెదడులను ముందు వారిచే విధానాలను అవలంబిస్తున్నా కేంద్ర ప్రభుత్వంపై, విద్య ప్రైయివేటీకరణ ప్రోత్సహిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందాలు ద్రాక్షల చేస్తున్న రాష్ట్రప్రభుత్వంపై భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు నిర్మించాలని సూచించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అధ్యక్షతన నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ఆఫీస్ బెరర్స్ నాయక్, సైదా, వెంకటేష్, రమేష్, రవీందర్, లక్ష్మీ, దుర్గలను ఎన్నుకున్నారు. మహాసభల జయప్రదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణం పేరిట భూముల ఆక్రమణకు యత్నం

- శంకుస్థాపనకు వచ్చిన అధికారులు, పోలీసులను అడ్డుకున్న గ్రామస్తులు
- పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ భవన నిర్మాణం పేరిట ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు అధికారులు పోలీసులు అడ్డుకున్న సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం జంకు తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి సోమవారం శంకుస్థాపన చేసినందుకు అధికారులు పోలీసులు వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తుల మాటలను పట్టించుకోకుండా అధికారులు శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా గ్రామానికి చెందిన రమి అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. అక్కడే ఉన్న గ్రామస్తులు



ఆ మహిళను పోలీసు వాహనంలో ఏరియా ఆస్పత్రి తరలించి చికిత్స అందించారు. పంచాయతీ భవనం పేరిట పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కాజేసేందుకు అధికార పార్టీ సర్పంచ్ కుట్రలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గత 40 సంవత్సరాల నుండి తమ స్వాధీనంలో ఉన్న భూమిని దొంగ పట్టా చేయించి స్వాహా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నిన్నటి వరకు 65 సర్వే నెంబర్ పట్టా భూమి అని చెప్పి ఇప్పుడు ప్రభుత్వ భూమి అని ఎలా చెప్తుతారని ఆరోపించారు. 45 సర్వే నెంబర్ భూమి మరోచోట ఉన్నదని అట్టి భూమిని సర్పంచ్ కాజేయలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆక్రమణకు పాల్పడుతున్న సర్పంచ్‌తో పాటు వారికి సహకరిస్తున్న తహసిల్దార్, రూరల్ ఎస్సై, గ్రామ కార్యదర్శులను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని, ఈ నెల 5న లేబర్ కమిషనర్ ఆఫీస్ చలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా కార్యదర్శి సిహెచ్.లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక శాఖ మంత్రి మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటారు సైకిళ్ళు ఇస్తామని ప్రకటించి నేటికీ సంవత్సరం కావస్తున్న ఒక్క మోటార్ సైకిల్ కూడా ఇవ్వకపోవడం కార్మికుల పట్ల వారి కపట ప్రేమకు, చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ప్రమాదాలు, సహజ మరణాలు, పెళ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక నష్టపరిహారాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కొత్తగా తీసుకువచ్చిన తంబు సిస్టం వలన కార్మికులు పనిచేసే చేతి వేళ్లపైన గీతలు అరిగిపోయి తంబులు రాకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆలోచించి ఐరిస్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా చండూరు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-చండూరు

చండూరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మునుగోడు ఉప ఎన్నికల వేళ చండూరు బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చండూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ హామీ ప్రకారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో చండూరు, నాంపల్లి, మర్రిగూడ, మునుగోడు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల

ఇటీవల మండల కేంద్రానికి చెందిన కోదాటి వెంకయ్య మరణించారు. ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసాగా మునగాల శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు సిరి కొండ అంతయ్య మాట్లాడుతూ శాలి వాహన కులానికి చెందిన పేద, మధ్య తరగతి కుటుంబాలు కష్ట సమయంలో వున్నప్పుడు సొసైటీ ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలబిందెల గోవిందు, పాలబిందెల నర్సింహారావు, కొత్తపెల్లి వెంకటేశ్వర్లు, పలువురు కమిటీ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి: సిరికొండ అనిల్‌కుమార్

నవతెలంగాణ-నేరేడుచర్ల



సెప్టెంబర్ 5వ తేదీని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ పక్షాన సోమవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి: సిరికొండ అనిల్‌కుమార్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల్లో మంచి పని సంస్కృతిని అలవర్చేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.బదిలీలు పదోన్నతులు త్వరగా పూర్తిచేసి ఉపాధ్యాయ ఖాళీలకు నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేయాలని కోరారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రారంభించిన మన ఊరు - మన బడి- మనబస్తీ - మనబడి కార్యక్రమానికి సరిపడా నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అన్ని స్థాయిల్లో పర్యవేక్షక అధికారుల ఖాళీలను భర్తీ చేయాలిని కోరారు.ఉపాధ్యాయ దినోత్సవ స్ఫూర్తిని ప్రభుత్వం నిలబెట్టాలని కోరారు.



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

గత ఎన్నికలకు ముందు హామీలిచ్చి అధికారంలోకొచ్చిన వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం 2014లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు ఇబ్బడి ముబ్బడిగా పెంచి సామాన్యులపై భారాలు మోపిందన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి వారి దివాళ్లకోరి విధానాల వలన పరిశ్రమల మూతబడి ఒక కోటి 50 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా రోడ్డున పడ్డారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి బొజ్జ శ్రీను బత్తుల లింగయ్య సైదులు గజ్జల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 10వ తారీఖు నుండి 17వ తారీకు వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు నాడు తెలంగాణ ప్రాంతంలో భూస్వాములకు దొరలకు రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం నిర్వహించారన్నారు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాలలో భూములు పంచి 4000 గ్రామాలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందన్నారు అనంతరము గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా దోసపాటి పెద్ద శీను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు చర్లపల్లి మల్లయ్య పార్టీ సభ్యులు గురజాల నాగయ్య అండం వెంకటమ్మ గురజాల వెంకన్న మేకల పుష్ప గురజాల సోమయ్య తుర్క నాగమ్మ గురజాల చిన్న వెంకన్న దోసపాటి చిన్న శీను గురజాల ఎల్లయ్య బక్కయ్య పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కేంద్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోసనసబోయిన హుస్సేన్ అన్నారు. సోమవారం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, జిట్టబోయిన అరవింద్, వెంకటేశ్వర్లు, కటిక వెంకటయ్య విజయలక్ష్మీ, రాములమ్మ ఎంకమ్మ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 14 వార్డ్ ఇంచార్జి మహేశ్వరం సందీప్‌నేత, నాయకులు నిర్మల యాదగిరి, జీడీ దాసు, గోపాల్‌దాస్ మల్లేష్,యూత్ నాయకులు చెడె విగ్నేష్, జీడీ సునీల్, వెంకన్న,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నాగారం

నాగారం మండలం పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జలగం అనిల్, ఉపాధ్యక్షులుగా చిప్పలపల్లి మధు, ప్రధాన కార్యదర్శిగా శాగంటి నవీన్, కోశాధికారిగా మల్లెపాక గణేష్, సహాయ కార్యదర్శిగా కుంటపల్లి హరికృష్ణ, ప్రచార కార్యదర్శిగా గండెల నరేష్, సహాయ కోశాధికారిగా కుంటపల్లి సురేష్, గౌరవ అధ్యక్షులుగా తడకమళ్ళ నాగమల్లయ్య మల్లెపాక యాకయ్య, గౌరవ సలహాదారుడుగా మల్లెపాక గిరి, క్రీడల కార్యదర్శిగా చిప్పలపల్లి ఎలేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా చిప్పలపల్లి అయోధ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు జలగం అనిల్ మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ప్రతిష్టించే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు యువకులు, గ్రామ ప్రజలు, మేధావులు,కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండి విగ్రహ ఆష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి,సమాజ సేవకు కృషి చేస్తానని తెలిపారు. నమ్మకంతో తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటపల్లి సుధాకర్, మల్లెపాక ముత్తయ్య, కుంటపల్లి యాదయ్య, మల్లెపాక నాగయ్య, మరిపెల్లి వీరయ్య, శాగంటి రవి, కుంటపల్లి చంటి, చిప్పలపల్లి రాకేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

సోషల్‌మీడియా ప్రకటన పట్ల ప్రతి ఒక్కరూ అప్రమతంగా ఉండాలని గరిడేపల్లి ఎస్సై పీ.వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ప్రధానమంత్రి డిజిటల్ సాక్షరత అభియాన్ సర్టిఫికేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడంతా డిజిటల్ యుగం నడుస్తుందని, ప్రతి ఒక్కరూ కూడా డిజిటల్ లిటరసీపై అవగాహన కలిగి ఉండాలన్నారు.సైబర్ నేరాల బారీన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా సొమ్మును తిరిగి పొందేందుకు టోల్‌ఫ్రీనెంబర్ 1930 ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఆడపిల్లలకు ఏదైనా అసభ్యకరమైన మెసేజ్‌లు, ఇబ్బందులు కలిగితే షీటీమ్‌లనుగాని, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గాని వెంటనే సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ. సుధాకర్, ఉపాధ్యాయులు ఎస్. రాము, వీఎల్ఓ జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులకు.. ఉద్యోగభద్రత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అరకొర వేతనంతో 15 ఏండ్లుగా ఉద్యోగం చేస్తున్నామని ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అమలు చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆర్.వెంకటేశ్వరు,వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో వారు మాట్లాడారు. పరీక్ష కు హాజరై రోస్టర్ పాయింట్ ఆధారంగా ఎంపికయ్యామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే మా జీవితాల్లో మార్పు వస్తుందనుకున్నామన్నారు.కానీ ఇంతవరకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, కనీస వేతనం అమలు కాక వివిధ శాఖలైన సీఆర్పీ, కేజీబీవీ, ఐఆర్పీ, గర్ల్స్ హాస్టల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్,ఎల్ డీఏ,టీటీఐ,ఏఎన్ఎం,బోధన, బోధనేతర శాఖలలో జిల్లావ్యాప్తంగా సుమారు 700 మందికి పైగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ శ్రమదోపిడీకి గురవుతున్నామని తెలిపారు.మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రమాదబీమా రూ.5లక్షలు, విధి నిర్వహణలో మరణించిన వారికి రూ.10లక్షల



ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రాంబాబు, రవికుమార్, సమాచార కార్యదర్శి సయ్యద్, కోశాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా సమన్వయకర్త మామిడి సైదయ్య, కన్వీనర్ లు శ్రీను, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

'అమరవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మరమ్మతులు చేయాలి'



నవతెలంగాణ-హుజూర్‌నగర్

కృష్ణా నదిపై ఏర్పాటు చేసిన అమరవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను వెంటనే మరమ్మతులు చేసి ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులను ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మెన్ దొండపాటి ఆదిరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగగిరి, మాజీ సర్పంచ్ ఎండీ.నిజాముద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పరిధిలో అమరవరం, అంజలిపురం, యాతవాకిళ్ళ, అల్లిపురం, బక్కమంతులగూడెం, దొనబండ తండా, పాత తండా, చౌటపల్లి, మఠంపల్లి మండల పరిధిలోని గ్రామాలు ఉన్నాయన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సరైన మరమ్మత్తులు చేయకపోవడం వల్ల మూలబడిందని దీనితో రైతుల పొలాలకు సాగునీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఈ గ్రామాల రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ను వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందేలా కృషి చేయాలని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ లలి ఫ్ట్ ఇరిగేషన్‌కి మరమ్మతులు చేసి రైతుల పొలాలకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు అశోక్, అంజలిపురం మాజీ సర్పంచ్ భోగాల పిచ్చిరెడ్డి, కర్నాటి వీరనాగిరెడ్డి , సంగీతల వెంకట్ రెడ్డి, ఉస్తెల శ్రీనివాస్‌రెడ్డి, గంగసాని ఎల్లారెడ్డి, వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రతీకగా కిట్స్ కళాశాల

- కళాశాల చైర్మెన్ డాక్టర్ నీలా సత్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళా సాధికారతకు ప్రతీకగా కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కృషి చేస్తుందని కళాశాల చైర్మెన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థినికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కళాశాలలో నాణ్యత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని తెలిపారు. కళాశాలలో ప్రమాణాలు, విద్యార్థులు సాధించిన ఫలితాలతో తల్లిదండ్రుల ఆదరణతో ఈ ఏడాది కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లాలో 100 సీట్లు భర్తీ అయిన కళాశాల తమది ఒక్కటే అన్నారు. గత రెండున్నర దశాబ్దాలుగా మహిళా సాధికారత కోసం కళాశాల యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. నేడు కళాశాల నుండి వంద లాది మంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థినులు సీనియర్లను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలన్నారు. కళాశాల యాజమాన్యం అన్ని రకాల వసతులు కల్పిస్తుంది పేర్కొన్నారు. కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల భోగరాజు



సామ్రాజ్యం వంటిదన్నారు. కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు రకాల బహుళ జాతీయ సంస్థలను ఆహ్వానించి వందలాది జాబ్ మేళాలను నిర్వహించిన కళాశాల ఉమ్మడి జిల్లాలోనే కిట్స్‌ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జునరావు, ఏవో కృష్ణారావు, అధ్యాపకులు, విభాగ అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బుచ్చయ్యచారి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు



నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అలుగూరి బుచ్చయ్యచారి మృతి పార్టీ, ప్రజాసంఘాలకు తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం గుండెపోటుతో మృతి చెందిన బుచ్చయ్యచారి అంత్యక్రియలు సోమవారం మునగాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చయ్యచారి కుటుంబం నాటి నుంచి నేటివరకు పార్టీకి అంకితమై పనిచేశారని కొనియాడారు. అంతకు ముందు బుచ్చయ్యచారి మృతదేహానికి పలువురు నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివై ఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, నవతెలంగాణ విలేకరి అలుగుబెల్లి వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, పార్టీ మండల కమిటీ సభ్యులు బోనాల మంగయ్య, మృతునికు మారులు అలుగూరి వీరనారాయణ, అలుగూరి హరినాధబాబు, అలుగూరి గిరిబాబు, నాయకులు మండవ శేషు, కిన్నెర వెంకన్న పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ఉమ్మడి అన్నారం మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) నాయకురాలు, సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు తల్లి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ నాయనమ్మ ధనియాకుల లక్ష్మమ్మ గత శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, జగిత్యాల ఎస్పీ యగ్గడి భాస్కర్, సీపీఐ(ఎం) గరిడేపల్లి మండల కార్యదర్శి ఎస్ కే .యాకూబ్, వ్యవసాయ కార్మిక సంఘం దోసపాటి భిక్షం, పటాన్ మహబూబ్ అలీ, గ్రామంలోని వారి గృహానికి వేర్వేరుగా హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సినిమా అంటేనే ఓ సాహసం

నవతెలంగాణ-కోదాడరూరల్



సినిమా అంటేనే ఓ సాహసమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం యువకులు నూతనంగా నిర్మిస్తున్న రైతు అంశంపై సినిమాకి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ క్లాప్ కొట్టి ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్ర నిర్మాత రొడ్డవేన శ్రీనివాస్, దర్శకుడు తిరుపతిని రైతుల అంశంతో తీసే సినిమా ఒక సాహసమని ప్రశంసించారు. ఈ సినిమాని ప్రతిఒక్కరు చూసి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లాకార్యదర్శి సాలె రామారావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యరసాని కృష్ణయాదవ్, మండల అధ్యక్షుడు మేరే యల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఆట వస్తువులతో ఆటలు ప్రారంభం

నవతెలంగాణ-మోతె

రత్న సూర్య కుటుంబం ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో స్థానిక ప్రాథమిక పాఠశాలకు విరాళంగా ఇచ్చిన ఆటవస్తువులతో సర్పంచ్ మెట్టు అలివేరి నారాయణరెడ్డి ఆటలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ గురజాల స్వరూప, ప్రధానోపాధ్యాయులు ఎన్.తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, మహిళా సంఘం సభ్యులు యానాల శోభారాణి,బొక్క కవిత, కుంట విజయ, కారిం గుల సరిత,వెంకటరమణ, కొండల్ పాల్గొన్నారు.



స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలి

- స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని స్వర్ణకారుల సంఘం జిల్లాఅధ్యక్షులు తొగిటి మురళి డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్‌లో స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫైర్‌కమిటీని పెండింగ్‌లో ఉంచిందన్నారు. చేనేత కార్మికుల వలె స్వర్ణకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు.అలాగే 272 జీవోను సవరణ చేయాలని, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ ,శ్రీకాంతాచారి ఎన్నో పోరాటాలు నిర్వహించారని తెలిపారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేతివృత్తుల వారికి న్యాయం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ స్వర్ణకారులపై కపటప్రేమ చూపడం తగదన్నారు. 2018 లోనే స్వర్ణకారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున హైదరాబాదులో స్వర్ణకార భేరి నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బాణాల శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ సలహాదారు నారాయణదాసు రామాచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీరామోజు సతీష్‌కుమార్,రాష్ట్ర సహాయకార్యదర్శి మధుసత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు అనుముల బ్రహ్మాచారి, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు ఆకవరపు పరిపూర్ణాచారి, ప్రధానకార్యదర్శి నారాయణదాసు నరసింహాచారి, ఉపాధ్యాయులు అమరవాది దామోదర్,తుంగతుర్తి మండల అధ్యక్షులు కె.రామాచారి, ప్రధానకార్యదర్శి సంతోష్‌కుమార్, నూతనకల్ మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజకుమార్, కందుకూరి కాంతచారి, పిన్నం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



పీఏసీఎస్‌కేంద్రాన్ని సందర్శించిన డీఏఓ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పంటలకు అవసరమైన ఎరువులను ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి డి .రామారావునాయక్ తెలిపారు.సోమవారం మండలంలోని నెమ్మికల్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాన్ని సందర్శించి మాట్లాడారు. నెమ్మికల్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘంలో ఆదివారం సాయంత్రం వచ్చిన 444 బస్తాల యూరియాను సోమవారం ఉదయం రైతులకు అందజేశారు. సోమవారం 333 బస్తాల యూరియాను తెప్పించనున్నట్టు తెలిపారు.ఏపూరు గ్రామంలోని పీఏసీఎస్ కేంద్రంలో 333 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నదని,అక్కడ కూడా రైతులకు యూరియాను అందిస్తున్నామన్నారు.మండలంలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు సరఫరా చేస్తామని తెలిపారు. .రైతులు తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.దివ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ లక్ష్మారెడ్డి, రాము, శ్రీకాంత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వెలిశాలలో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని వెలిశాల క్రాస్‌రోడ్‌లో రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ప్రేమ్‌ప్రసాద్ అధికారులను కోరారు. సోమవారం ఆయన మున్సిపల్‌కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.మండలపరిధిలోని వెలిశాల, గుండెపురిచ, సిద్ధి సముద్రం రాజనాయక్, కొక్యా,కొట్యా తండా,మొండి చింత, మామిడాల, జలాల్పురం,బండ్ల పల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు మీ సేవ కోసం తిరుమలగిరికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే వెలిశాల క్రాస్ రోడ్ వద్ద మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల కేంద్రంలోని శ్రీసాయి స్టీల్స్ నిర్వాహకులు ఐత సుమంత్ పుట్టిన రోజును పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల నందు విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చదువులు,ఆటల్లో మెరుగ్గా రాణించే విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని ఆ విధంగా విద్యార్థులు రాణించాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు బట్టు. మధు మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై ప్రేమాభిమానాలు చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఎస్ ప్రధానోపాధ్యాయురాలు కట్టా మాధవి ,ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు ,ఎం యాదగిరి, వెంకటలక్ష్మిస్వాతి, అంగన్వాడీ టీచర్ వజ్రాల. వెంకట రమణ, సభియ,బి వెంకట కృష్ణ ,శభీన పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చివ్వెంల

వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గించి 33 కోట్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించి, దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది ఉజ్వల లబ్దిదారులకు రూ.400 అదనపు ప్రయోజనం జరిగినందుకు మండలంలోని వాల్యతండాలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధికార ప్రతినిధి ధరావత్ రవి నాయక్, నాయకులు బానోత్ పవన్, ధరావత్ చక్రు,మహిళలు పూలమ్మ, శారద, భారతి, లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



టాయిలెట్ నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే సంఘమిత్ర కార్యాలయంలో టాయిలెట్లు నిర్మాణానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రెండు లక్షల రూపాయలు సోమవారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా వీవోఏ గౌరవ వేతనం పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మహిళలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ఏబీఎన్ సీసీ ఆఫీస్ సిబ్బంది ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలని ఎన్‌హెచ్‌ఎం స్కీం ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న అల్ క్యాడర్స్ ఉద్యోగులందర్ని పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 5వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, డీఎంహెచ్‌ఓ మల్లికార్జునరావులకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, కాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కామ్రాన్, వినోద్, సౌజన్య, మధు, శ్రీదేవి, రమేష్, సరిత, భార్గవి, శిరీష, ఉదయశ్రీ పాల్గొన్నారు.

ధర్నాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులు బైకులు, స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని వెల్ఫేర్ బోర్డు ఎదుట నిర్వహించే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీడబ్ల్యూయూ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ల నర్సింహ కోరారు. సీఐటీయూ అనుబంధ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సోమవారంమోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో కందుకూరి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికులకు బైకులు, మహిళా కార్మికులకు స్కూటీలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఏడాది గడిచినా హామీ అమలు చేయడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మేడి శ్రీను, కోశాధికారి జంగ సైదులు, కమిటీసభ్యులు దాసరి ఎలేందర్, మేడి మల్లేష్, బుశిపాక సతీష్, వంగాల శ్రీనివాస్, దాసరి నర్సింహ, సురేష్,గూడెపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఈనెల15న జరిగే టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 2023 పరీక్షను పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో ఆయన టెట్ పరీక్ష ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ నెల 15 వ తేదీ శుక్రవారం నాడు మొత్తం 13 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9-30 గంటల నుండి 12.00 వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు పేపర్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పేపర్ 1 సంబంధించి 2976 మంది, పేపర్ 2 సంబంధించి 2822 మంది హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ స్ట్రాంగ్‌రూమ్, రూట్ ఆఫీసర్ల వెంట పరీక్ష మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లకు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, విద్యుత్ శాఖ పరీక్ష రోజున అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, ఆర్టీసి సిబ్బంది పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు విద్యార్థులకు బస్సుల సౌకర్యం కల్పించాలని, భువనగిరి మున్సిపల్ కమిషనర్ పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం, పారిశుధ్య సౌకర్యం కల్పించాలని, ట్రెజరీ అధికారి స్ట్రాంగ్ రూములో పరీక్ష మెటీరియల్ భద్రపరచాలని, అలాగే పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, ఛీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లకు పరీక్ష నిర్వహణపై తగిన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు,ఎస్డీసీ నాగలక్ష్మి జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, ఆర్టీసీ డీఎం శ్రీనివాసగౌడ్, ట్రాన్స్‌పోర్టు అధికారి రఘుబాబు, విద్యుత్ శాఖ ఏడీఈ సత్యప్రకాశ్, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మోహన్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, విద్యా శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు

•మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



జై కేసారం గ్రామంలో కోటి యాభై లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ,అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి చొరవతో మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని జై కేసారం గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.జై కేసారం గ్రామ అసోనిగూడెంలో నూతన చౌక దుకాణ షాపును ప్రారంభించారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలు 2014లో నాకు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు.2018లో కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే ఆయన ఏ పనులు చేయకుండా ఈ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో జై కేసారం సర్పంచ్ కోర్పూరి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి,రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలుయాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కుర్మ, మాజీ సర్పంచ్ ఆల్మాసిపేట కిష్టయ్య, ఢిల్లీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

• సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాలో నర్సిరెడ్డి మాట్లాడారు.ఈ పథకం ప్రారంభించినప్పటి పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ.1000మాత్రమే చెల్లించడం దురదృష్టకరమన్నారు.5 నెలలుగా కట్టెలు,కూరగాయల బిల్లులు చెల్లించకపోవడం కార్మికుల పై ప్రభుత్వం చిన్న చూపు చూడడమేనన్నారు.2022 మార్చి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజనం కార్మికులపై ఎనలేని ప్రేమ వలసబోస్తూ అదనంగా రూ.2000 పెంచుతామని శాసనసభలో వాగ్దానం చేశారన్నారు.పెండింగ్‌లోఉన్న వేతనాలతో పాటు బిల్లులు కూడా విడుదల చేయమని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు.20 రోజులు గడుస్తున్నా ఆదేశాలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 13న విద్యాశాఖ కమిషనరేట్ ఆఫీస్ ముందు ధర్నాకు పిలుపునిచ్చినట్లు గుర్తు చేశారు. ఈ ధర్నాలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేయు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చినారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు భద్రగోని చంద్రకళ,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపెల్లి బాలకృష్ణ, చింతకింది చంద్రమ్మ,ఎండి ఉస్మాన్ నీళ్ల పుష్పలత,కట్టెల పద్మవలిగొండ సుగుణమ్మ, కుక్కల స్వరూప, రాచకొండ రాములమ్మ, ఎల్లంకి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి



నవతెలంగాణ-మోత్కూరు

ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూటీఎస్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శారద క్లినిక్ ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా 35 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, టీఎస్ యూటీఎఫ్, పీఆర్ టీయూటీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శులు మెతుకు సైదులు, ధర్మారపు వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎన్.చారి, చేపూరి అనిల్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ఎం. వెంకట్ రెడ్డి, కార్యదర్శి బుస్స రవి, గుండు ప్రసాద్, టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ టీఎస్ నాయకులు ఎ.వెంకటాచారి, కె.మమత, సత్తయ్య, మల్లేశం, టి.ఉప్పలయ్య, కరుణాకర్, గాదె వెంకటేశ్వర్లు, ఎ.సుధీర్ రెడ్డి, గంధం శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, ఎస్.భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-ఆలేరురూరల్

కులవృత్తులకు బీఆర్ఎస్ పెద్దపీట వేస్తుందన డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు నాయి బ్రాహ్మణ లు వందమంది బి ఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కులాలకు మనసున్న మారాజు సీఎం కేసీఆర్ బీసీ బందు పథకం ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్కు ఉందన్నారు బీసీ బందు పథకానికి ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, బి ఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్ ,పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, మాజీ సర్పంచ్ చిరబోయిన మల్లేష్ ,నాయకులు దూసరి గణేష్ ,సొంటెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రాకుంటే వంట చేసేదెలా?

• సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లు రాకుంటే ఎలా వంట చేస్తారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మనసాల మధు ప్రశ్నించారు.సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎంఈఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మధ్యాహ్న భోజన కార్మికులకు కొన్ని నెలలుగా బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతూ విద్యార్థులకు వంట చేసేందుకు అప్పులు చేసి మరి దుకాణాలలో అప్పుకు సమానం తీసుకువచ్చి విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో రాష్ట్ర ప్రభుత్వం 2000 రూపాయల వేతనాలను పెంచుతున్నామని ప్రకటించి ఇప్పటివరకు పెరిగిన వేతనాలను ఇవ్వకపోగా కొన్ని నెలలుగా లక్షల రూపాయలను పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు.వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,సీఐటీయూ నాయకులు బుగ్గ లక్ష్మయ్య మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ,వసంత, యాదమ్మ,ఆగమ్మ పాల్గొన్నారు.

దళితబంధులో వివక్షను ఖండిస్తున్నాం



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దళితబంధులో వివక్షను ఖండిస్తున్నామని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందోజు శంకరాచారి అన్నారు. దండు మల్కాపురం గ్రామంలో 66వ బూత్ కమిటీ నిర్మాణం చేస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.దళితబంధు నిరంతర ప్రక్రియ అనే మాయమాటలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో భూమిలేని నిరుపేదలు భర్త లేని వాళ్ళు,ఒంటరి మహిళలు దళిత కుటుంబాల్లో చాలా ఉన్నారని వాళ్ళని గుర్తించకుండా స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాళ్లు ఎవరైతే మొక్కుతున్నారో వాళ్లకే దళిత బంధు ఇస్తున్నాడని దుయ్య బట్టారు.బీఎస్పీ నాయకులను ప్రలోభ పెట్టి మా పార్టీలోకి వస్తేనే దళితబంధు ఇస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆందోజు శంకరాచారి చెప్పారు.దళిత బంధు అనేది ప్రభుత్వ పథకమా కెసిఆర్ కుటుంబ పతకమా తేల్చాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ సమస్యలు తెలియని ఎమ్మెల్యే మాకు ఉండడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.బహుజన్ సమాజ్ పార్టీ రాబోయే రోజులలో అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని అడుక్కుతినే పథకాలు కాకుండా ప్రజలు ఆత్మగౌరవంతో బతికే పథకాలు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తీసుకోవస్తామని శంకరాచారి చెప్పారు.అనంతరం 66వ బూత్ కమిటీ అధ్యక్షులుగా మహేష్‌ను ఎన్నుకున్నారు.నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మెన్ పల్లె లింగస్వామి,ఏర్పుల అర్జున్, సీనియర్ నాయకులు చుక్క రాములు, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

బీబీనగర్:జార్ఖండ్‌లో ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు జరిగిన 14వ జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచి స్వర్ణ, రజిత పథకాలు సాధించారని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రామక పాండురంగ శర్మ సోమవారం ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బీకాం చదువుతున్న విద్యార్థిని అమూల్య, 60 కిలోల విభాగంలో స్వర్ణ పథకాన్ని సాధించినట్లు అలాగే ఐఎంఎ చదువుతున్న సుస్మిత, రజిత పథకం గెలుపొందినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ ఝాన్సీ ,అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు. వారి గెలుపు కోసం కృషి చేసిన పిటి స్వప్నను శాలువాతో సన్మానించినారు.



లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 9న (రెండవ శనివారం) నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 8.00 గం. ల నుండి సా 5.00 గం.ల వరకు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీ దేవీ కోరారు.సోమవారం మొదటి అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాద కేసులు, అన్ని సివిల్ సంబంధిత అన్ని కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు , కోర్టుకు వరకు రాకుండ ఉన్న బ్యాంక్, టెలిఫోన్, చిట్ ఫండ్ ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ లో ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం లభించడమే కాకుండా, సమయం వృదా కాకుండా ఉంటుందని ఆమె అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జీ కార్యదర్శి కే. మురళీ మోహన్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడినట్లయితే సివిల్ కేసులలో చెల్లించిన కోర్టు రుసుము తిరిగి చెల్లించబడునని తెలిపారు. అప్పీలు లేని తీర్పు, సమయము ఆదా అవుతుందని ,సామరస్య పూర్వకంగా కేసుల పరిష్కారం తద్వార సమిష్టి వాదం నెలకొని కుటుంబ, ఆర్థిక ప్రగతికి తోడ్పడవచ్చునన్నారు.జిల్లా వ్యాప్తంగా సివిల్ మరియు క్రిమినల్ కేసులు మొత్తంగా 6293, బి. ఎస్. ఎన్. ఎల్ కు సంబంధించి 412 కేసులు మొత్తంగా 6705 కేసులు పరిష్కారానికై గుర్తించడమైనదన్నారు. అన్ని కోర్టులకు ప్రత్యేకించి బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు.

ప్రభుత్వ డీగ్రీ కళాశాల, అలేరు అధ్యాపకుడికి ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖలో పని చేస్తున్న అధ్యపక ఆచార్యులకు ఉత్తమ అవార్డులు ప్రకటించింది. అందులో భాగంగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్రం అధ్యాపకుడు చిందం సత్యనారాయణ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, నల్గొండ ఉన్నత విద్యా విభాగంలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.ఇతను 2011లో ఏపీపీఎస్సీ ద్వారా డీగ్రీ అధ్యాపకుడిగా నియామకమయ్యారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో 2018సెప్టెంబర్ నుండి 2022 ఏప్రిల్ వరకు, ఎఫ్ఏసీ, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ కళాశాలకు ఎన్ఎ సీసీ, బీం స్థానం పొందుటకు కృషి చేశారు. వీరు రేపు రవీంద్రభారతిలో అవార్డు అందుకోనున్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణకు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్, అధ్యాపకులు జయపాల్, రేవతి, హరిత,రాజు, వెంకటేశం, మల్లేశం, నందకుమార్,విద్యాసాగర్, ముత్యాలు,ఉదయభాస్కర్, రమేష్ విద్యార్థులు అభినందనలు తెలిపారు.



స్వర్ణకారబంధు రూ.15 లక్షలివ్వాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

స్వర్ణకారులకు రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకార బంధు 15 లక్షల రూపాయలు ఇవ్వాలని చౌటుప్పల్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు కందుకూరి కిశోర్‌కుమార్ డిమాండ్‌చేశారు. సోమవారం రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపుమేరకు ఛలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన నిరసన దీక్షకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క స్వర్ణకారునికి నాలుగువేల రూపాయల పింఛన్ అందజేయాలన్నారు. స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి లక్ష్మీనారాయణచారి, దాసోజు బిక్షమాచారి, ముమ్మడి లింగాచారి, పెరికేటి గోవర్ధన్‌చారి, చొల్లేటి యాదగిరి, కూరెళ్ల బ్రహ్మాచారి, రామాచారి, పాండుచారి, దాసోజు సంపూర్ణాచారి, నాగేశ్, వెంకటేశ్వర్లు, శేషు, ప్రసాద్, శ్రీనివాస్‌చారి, సాయితేజ, అజయ్, సతీశ్, నర్సింహా, దశరథ పాల్గొన్నారు.

ధరల భారంతో పేదల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-మోత్కూరు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్య ప్రజలపై ధరల భారం మోపి నడ్డి విరుస్తున్నాయని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి విమర్శించారు. పేదలపై ధరల భారం మోపడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లజెండాలతో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. జీఎస్టీ పేరుతో పన్నుల భారం మోపారని, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని, ధరల భారంతో ప్రజలు ఏం కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు కూరెళ్ల నర్సింహ, సీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యదర్శులు గుండు వెంకటనర్సు, కూరపాటి రాములు, నాయకులు రాచకొండ రాములమ్మ దడిపెల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, చింతల కృష్ణారెడ్డి, కందుకూరి నర్సింహ, లెంకల యాదగిరి, గుండులక్ష్మి, కొంపెల్లి గంగయ్య, మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించాలి

•టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు

నవతెలంగాణ-భువనగిరి



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలందరికీ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు, అవార్డు గ్రహీతలందరూ మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి ,విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని కోరుతున్నాం.

రూ.50 వేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-ఆలేరురూరల్

భువనగిరి పార్లమెంటు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాస్‌రాజు శివశంకర్ పేదింటి కుటుంబానికి చెందడంతో 15, 20 సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీకి సేవలు అందిస్తున్న కారణంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శివశంకర్ గృహ నిర్మాణానికి సోమవారం రూ.50 వేల ఆర్థికసాయం అందజేయడంతో పాటు కుటుంబానికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాఘవపురం ఎంపీటీసీ ఆరే.ప్రశాంత్, వెంకటేష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెర్వులో ఉచిత చేపపిల్లలు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మల్లాపురం మత్స్యకారులు సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపల పంపిణీ సుమారు 2,50,000 రూపాయల విలువ గల 2,10,000 చేప పిల్లలను మల్లాపురం పెద్ద చెరువులో వేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులు మత్స్యకారుల సంఘం జిల్లా చైర్మన్ పాశం సంజయ్‌బాబుముదిరాజ్, సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్, కార్యదర్శి పల్లెపాటి బాలయ్య, డీఎఫ్ఓ రాజారాం, ఫీల్డ్ ఆఫీసర్ రవినాయక్, జిల్లా డైరెక్టర్లు బోయిని ఝాన్సీ, వాకిటి కృష్ణ, గ్రామ మొదటిపోరులు సర్పంచ్ కర్రెవెంకటయ్య, ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవ్, వార్డు సభ్యులు జిన్న బాలరాజు, గుళ్లేని భాస్కర్, పాలసంఘం చైర్మన్ ఒగ్గు బిక్షపతి, గడసంతల శ్రీశైలం, గుజరాతి రాము, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చుల జహంగీర్, మాజీ వార్డు సభ్యులు బరిగే మల్లేష్, కర్రె చంద్రశేఖర్, గ్రామ పెద్దలు పిట్టల ఆంజనేయులు, బద్రి గోపాల్, పుచ్చుల మహేందర్, బరిగే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ మల్లాపురం మత్స్యకారుల సంఘం పక్షాన మత్స్యకారులసంఘం అధ్యక్షులు పుర్మా బాలయ్య, కార్యదర్శి ఇండ్ల వెంకటేష్, వచ్చిన అతిథులందరికీ సన్మానించారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



•కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

భువనగిరిరూరల్ :ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో 11 ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ శాఖ 10, జిల్లా పంచాయతీ అధికారి ఒకటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

మంగళవారం | సెప్టెంబర్ 05,2023 | www.navatelangana.com

మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వారి అభివృద్ధికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం నూతన ఎమ్మెల్యే కార్యాలయంలో మైనారిటీలకు 100శాతం సబ్సిడీతో కూడిన లక్ష రూపాయల మైనారిటీ



బంద్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు ముస్లిం యువకుల విద్యా కోసం వారు సామాజికంగా ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నాగార్జునసాగర్ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లవుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని పాలకీడు గరిడేపల్లి నేరేడుచర్ల మఠంపల్లి మేళ్లచెరువు చింతలపాలెం మండలాల పరిధిలో బావులు, బోర్ల కింద రైతులు సేద్యం చేసుకున్న వరి పత్తి మిర్చి పంటలు ఎండిపోతున్నాయని సాగర్ నీటిని విడుదల చేసి వాటిని కాపాడాలని రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, నాయకులు ఎల్లవుల రమేష్, మామిడి నరసయ్య, జి .వెంకన్న, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ గోస

- కార్డుల కోసం ఏండ్ల తరబడిగా ఎదురుచూపులు
- సంక్షేమ పథకాల అమలుకు అర్హుల అరాటం
- మార్పులు.. చేర్పులకు నో ఆప్షన్
- ఆన్‌లైన్ కాగితాలే దిక్కు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందంటూ ఓవైపు లీడర్లు, ప్రజాప్రతినిధులు ప్రచారం ఊదరగొడుతున్నారు.మరోవైపు మాత్రం కనీసం రేషన్ కార్డు ఇచ్చే దిక్కులేక పేదకుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై.. దాదాపు 9 ఏండ్లు గడిచింది.అయినా నేటికీ పేద, మధ్య తరగతి కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించిన పాపానపోలేదు.ప్రభుత్వం కొన్ని సంక్షేమ పథకాల అమలు కోసం రేషన్ కార్డులను ప్రమాణికంగా తీసుకుంటోంది. కానీ అర్హులకు రేషన్ కార్డులు అందించడంలో మాత్రం ఘోరంగా విఫలమవుతోంది.



ఇదిలావుంటే..

సామాజికమాధ్యమాల్లో తరచూ కొత్త రేషన్ కార్డుల అప్లికేషన్లు అంటూ ప్రచారం జరగడం.. అర్హులు మీసేవా కేంద్రాలు, రెవెన్యూ కేంద్రాల వెంట తిరగడం పరిపాటిగా మారింది.

ఉమ్మడి జిల్లాల్లో వేల సంఖ్యలో ఎదురుచూపులు..

ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా వేలాదిమంది అర్హులు కొత్త రేషన్ కార్డుల కోసం వెయ్యికండ్లతో ఎదురుచూస్తున్నారు. నిజానికి ఉమ్మడి జిల్లాలో 8 లక్షల పైచిలుకు రేషన్ కార్డులు ఇప్పటివరకు ఉన్నాయి.కాగా ఒక్క నల్లగొండ జిల్లాలో 4,66,516 రేషన్ కార్డుల పరిధిలో 13,18,103 మంది సభ్యులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 3,24,336 రేషన్ కార్డుల్లో 8,79,990



మంది సభ్యులు కాగా, యాదాద్రి జిల్లాలో 2,16,945 రేషన్ కార్డుల్లో 6,25,148 మంది సభ్యులు ఉన్నారు. ఇదిలావుంటే.. ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 42వేల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రతి పథకానికి రేషన్ ప్రమాణికం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకానికి రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మరికొన్ని పథకాలకు సైతం రేషన్ కార్డు ఆధారంగానే అర్హతలను గుర్తిస్తుండడం గమనార్హం.నిజానికి రేషన్ కార్డు ఉన్న కుటుంబాలనే బీపీఎల్(బిలో పావర్టీ లైన్) కింద లెక్కలోకి తీసుకుంటారు. రేషన్ కార్డు లేకపోవడం వల్ల అన్ని అర్హతలు ఉన్నా..కేవలం రేషన్ కార్డు లేదనే సాకుతో సంక్షేమ పథకాలు అందకుండాపోతున్నాయనడంలో సందేహం లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకానికి సైతం వందలాది మంది అర్హులు రేషన్ కార్డు లేనికారణంగా అనర్హుల జాబితాలోకి వెళ్లిపోవడం కొసమెరుపు.

> నల్లగొండ పట్టణానికి చెందిన పాడిశెట్టి శిరీషకు దాదాపు నాలుగేండ్ల కింద వివాహమైంది.భర్త ప్రయివేటు ఉద్యోగి.అద్దె ఇంట్లోనే ఏండ్ల తరబడిగా నివాసం.కొత్త రేషన్‌కార్డు కోసం శిరిష దాదాపు మూడేండ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతోంది. కానీ నేటికి మంజూరు చేయలేదు. కనీసం తన అత్తింటివారి రేషన్ కార్డులోనైనా పేరు నమోదు చేసేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసేందుకు రేషన్‌కార్డు కీలకంగా మారింది. ఆమెకు రేషన్ కార్డు లేకపోవడంతో ఏం చేయాలో పాలుపోక తలపట్టుకుంది.

బీసీ లకు రూ.లక్ష రుణాల సమయంలోనూ లబ్ధిదారులు ఇదే తరహాలో నష్టపోయారు.

మార్పులు.. చేర్పులకు నో ఛాన్స్..

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయకపోవడం సంగతి పక్కనపెడితే..పాత కార్డుల్లోనూ మార్పులు.. చేర్పులకు అవకాశం కల్పించకపోవడం తీవ్ర ఇబ్బందుల్ని తెచ్చిపెడుతోంది. సాధారణంగా గతంలో రేషన్ కార్డు జారీ చేసే సమయానికి కొత్త దంపతులకు వివాహం జరిగి.. 9 ఏండ్లవుతున్నా.. వారి పిల్లల పేర్లు రేషన్‌కార్డులో లేవంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మరికొంతమంది యువతులకు వివాహాలు జరిగి.. అత్తింటి రేషన్‌కార్డులో పేరు నమోదు చేసుకోనేందుకు ఏండ్ల తరబడి మీసేవా కేంద్రాలు, రెవెన్యూ కార్యాలయాల వెంట ప్రదక్షిణలు చేస్తున్నారు. మరికొంతమంది యువతులకు గతంలో వివాహాలు కాగా, అమ్మగారింటి రేషన్ కార్డులో పేర్లు తొలగించి.. అత్తింటి రేషన్ కార్డులో పేర్లు చేయించుకునేందుకు ప్రయత్నించగా, వారి పేర్లు రెండూ రేషన్ కార్డుల్లోనూ లేకుండా పోవడం గమనార్హం. దీనికితోడు బోగస్ రేషన్ కార్డుల ఏరివేత పేరుతో వందల సంఖ్యలో కార్డులను తొలగించారనే ఆరోపణలు ఇప్పటికే లేకపోలేదు. ప్రభుత్వం వివాహమైన ఓటరుకార్డు మాత్రం వెంటనే తొలగించారు.మరీ వివాహమైన వారికి వారి పిల్లల పేర్లను రేషన్‌కార్డుల్లో ఎందుకు చేర్చడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

- అధికారులకు ఆదేశాలు
- జారీ చేసిన ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వ స్థలాలలో అధికార, ఇతర పార్టీలు ఎవరైనా సరే కబ్జాలకు పాల్పడితే రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి తెలిపారు. ఆలేరు పట్టణంలో సోమవారం షాదీఖాన, వైయస్సార్ గార్డెన్ ఆవరణలో ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు కట్టుకొని 20 సంవత్సరాల నుండి పట్టాలు లేని లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టా స్థలాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో పేద ప్రజలు ఇల్లు కట్టుకొని ఉన్నట్లయితే 125 గజాల స్థలాన్ని ప్రభుత్వం రెగ్యులేషన్ చేయడానికి 58 జీవో వచ్చిందని పేర్కొన్నారు. ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామలలో ప్రభుత్వ స్థలాలలో ఇల్లు కట్టుకున్న పేదలకు రెగ్యులర్ చేస్తూ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 250 ఆపై ఉన్న స్థలంలో రెగ్యులర్ చేయడానికి 59 జియో ప్రకారం రెగ్యులర్ చేయబడుతుందన్నారు. పట్టణంలో వివర్స్ కింద చేనేత కళాకారులకి దిగిన ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. 2020కి ముందు ఇండ్లు కట్టుకొని ఉన్న వారికే, కేవలం అర్హులైన వారికి, ఈ జీవోలు వర్తిస్తాయని కబ్జాదారులకు కాదని చెప్పారు. జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉన్న కొందరు తప్పుడు గీతలు గీసిన కారణంగా ఇప్పటివరకు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేకమంది కోర్టులో చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు. కొత్త రెవిన్యూ అధికారులకు ఏమీ అర్థం కాని పరిస్థితి, సర్వేలలో టిపన్ అంటే కూడా తెలియని స్థితి నేడు నెలకొందన్నారు. రైతుల భూములలో గ్రామ కంటాల లో ఇక తప్పుల తడక ఉందన్నారు.తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.ఆలేరు పట్టణంలో 54 జీవో ప్రకారం 10 మందికి, బొమ్మల రామారం ఒకరికి, రాఘవపురం 60 మందికి పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మెన్ వస్పరి శంకరయ్య, సర్పంచ్ బకరం ప్రసాద్, ఉపసర్పంచ్ పద్మ, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, కౌన్సిలర్ బేతి.రాములు,గ్రంథాలయాల డైరెక్టర్ బాలస్వామి, మార్కెట్ డైరెక్టరు .పి.వెంకటేష్, ఎం.రమణారెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ

- అక్షర ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు బత్తుల దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అస్తిత్వం హైదరాబాద్ ఎన్జీవో సౌజన్యంతో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తుల దామోదర్‌రెడ్డి చేతుల మీదుగా సూర్యాపేట మండల పరిధిలోని సోమవారం కేసారం మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ పుస్తకాలు పాఠశాల విద్యార్థుల మనో వికాసానికి, పిల్లలలో నైతిక విలువ వలన చదవడం, సృజనాత్మకత తో చదువు పట్ల అభిరుచి పెంపొందించడానికి



తోడ్పడుతాయన్నారు.అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆర్.నాగయ్య మాట్లాడుతూ పుస్తకాలు అందజేసిన అస్తిత్వం ఎన్జీవో హైదరాబాద్ తోపాటు అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వాళ్లకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల ,నాగమణి విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

గద్దర్,అలీఖాన్‌ల అమరత్వం సమాజానికి తీరనిలోటు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజా యుద్ధనౌక గద్దర్, అలీఖాన్ ల అమరత్వం సమాజానికి తీరనిలోటని ప్రొఫెసర్ జానకిరెడ్డి, రచయిత కస్తూరి ప్రభాకర్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని త్రివేణి కళాశాలలో గద్దర్, జహీర్‌అలీఖాన్‌లను సంస్మరించుకుంటూ సభ నిర్వహించారు.'విద్యారంగంలో ప్రజాస్వామ్య విలువలు-విద్యార్థుల పాత్ర' అనే అంశంపై జరిగిన సభకు పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గద్దర్, జహీర్‌అలీఖాన్ అమరత్వం సమాజానికి తీరని లోటన్నారు.వారిద్దరు గొప్ప ప్రజాస్వామిక వాదులని కొనియాడారు.విద్యార్థి దశ నుండే ఇంజనీరింగ్ విద్యను వదిలి ప్రజల కొరకు గాయకుడిగా మారి దోపిడి పీడన లేనటువంటి సమాజం కొరకు చివరి శ్వాస వరకు కృషి చేశారనీ తెలిపారు.నేటి విద్యావస్థలో అనేక లొసుగులుఉన్నాయన్నారు.పాలకులు వ్యాపార దృక్పథంతో విద్యను ప్రైవేటీకరిస్తున్నరని ప్రభుత్వ బాధ్యతరాహిత్యాన్ని ఎత్తిచూపారు.అనంతరం మూఢనమ్మకాలు సమాజంలో ప్రజలను తప్పుడు మార్గంలో తీసుకెళుతున్నాయని, దాని నుండి బయటపడాలంటే విద్యార్థులు చైతన్యం పొందాలని తెలియజేస్తూ ప్రయోగం చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాల లింగయ్య, సీయూసీ అబ్దుల్ కరీం, నల్లెడ మాధవరెడ్డి,టీవీవీ జిల్లా అధ్యక్షుడు గుండాల సందీప్, సైన్స్ ప్రచారకులు కొండల్‌రెడ్డి, సుదర్శన్, సామాజిక కార్యకర్త దడిపల్లి వెంకట్, పీడీఎస్‌యూ జిల్లా కన్వీనర్ మరికంటి హరీష్ లు పాల్గొన్నారు.



పెంచిన వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనాలను చెల్లించుటకు బడ్జెట్ వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లును తక్షణమే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించిన అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మార్చి 15 న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా రూపాయలు 2000 పెంచుతున్నట్లు ప్రకటించారు.ఎరిగిన వేతనం, ఇతర సమస్యల పరిష్కారం చేయనట్లయితే సెప్టెంబర్ 13వ తేదీ చలో హైదరాబాద్, విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సెప్టెంబర్ 13వ తేదీన కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, నాయకులు జాకటి లక్ష్మమ్మ, కొండ రాములమ్మ, పోతేపాక లింగమ్మ, బకరం పద్మ, దండ పుష్పలత, మల్లెబోయిన మంగమ్మ, పోలి నాగమ్మ, రాములమ్మ, కళమ్మ, ముత్తమ్మ, శంకరమ్మ, పాల్గొన్నారు.

దామరచర్ల : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో జానయ్యకు మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్కే.కరీం మునిష సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బేరం దయానంద్, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



నల్లగొండలో...

చండూరు : తెలంగాణమధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. చండూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం చండూరు తహసిల్దార్ రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ మధ్యాహ్న భోజనకార్మికుల సంఘంమండల అధ్యక్షులు గంజి కృష్ణయ్య, మండల కార్యదర్శి ముత్త వాణి, ఉపాధ్యక్షులుకట్ట యాదమ్మ, పల్లె కవిత, సీత యాదమ్మ, సీతా కమలమ్మ, పోలే మహేశ్వరి, మంగమ్మ, మరియమ్మ, జయమ్మ, సుజాత, ఇరిగి యాదమ్మ, రోజా, జయమ్మ, సుగుణమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా నలుమూలల నుండి ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించిన అర్జీలను జిల్లా అధికారులు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సి.హెచ్ ప్రియాంక సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై అందించిన అర్జీలను సత్వరమే పరిశీలన చేసి పరిష్కరించాలని సూచించారు.భూసమస్యల కు సంబంధించి 20, ఇతర శాఖలకు సంబంధించి 5 దరఖాస్తులు మొత్తం 25 అందాయన్నారు. కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక వెబెక్స్ ద్వారా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో సంపద వనాలపై ఎంపీడీవోలతో ఇరిగేషన్ లాండ్స్ నందు బ్లాకులవారీగా సమీక్షించారు.మండలాల వారీగా పూర్తయినవి, ఎన్ని బ్లాకులలో ఇంకా మొక్కలు నాటాలో అడిగి



తెలుసుకున్నారు.ప్లాంటేషన్ ప్లానిటేషన్ పూర్తయిన చోట ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేయని వాటి యొక్క వివరాలు అందించాలని తెలిపారు. మొక్కలు తక్కువ ఉన్నచోట అటవీ శాఖ నుండి తీసుకొని అన్నిచోట్ల మొక్కలు నాటాలని తెలిపారు. 5న నిర్వహించేగురుపూజోత్సవం కలెక్టరేట్ లో ఉదయం 8.00 గంటలకు కార్యక్రమం ఉన్నందున అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి అట్టి కార్యక్రమంలో పాల్గొను చున్నారని తెలిపారు. తదుపరి మంత్రి అన్ని శాఖల వారీగా జిల్లా కలెక్టర్ తో కలసి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహిస్తారని అధికారులందరు ఆయా శాఖల వారీగా పూర్తి స్థాయి నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం పశు సంవర్ధక శాఖ నుండి అందించే గొర్రెల యూనిట్లు, యస్.సి కార్పొరేషన్ ద్వారా దళితబంధు పథకంపై సమీక్షించారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ ద్వారా కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ఇప్పటి వరకు అందించిన రూ.లక్ష ఆర్థికసాయానికి సంబంధించి కోదాడ, హుజూర్‌నగర్ వివరాలను సంబంధిత సైట్‌లో నమోదు చేయాలని అలాగే సూర్యాపేట, తుంగతుర్తి లబ్ధిదారుల వివరాలను కూడా వెంటనే డేటా ఎంట్రీ, సైట్‌లో నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, ఏడీఏ రామారావునాయక్, డీహెచ్‌ఓ శ్రీధర్‌గౌడ్, సీపీఐ వెంకటేశ్వర్లు, డీఎఫ్‌ఓ సతీష్‌కుమార్,డీపీఓ యాదయ్య, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

- రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్దే లక్ష్యంగా నిధులు మంజూరు చేయిస్తున్నట్టు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.4కోట్లతో నిర్మించనున్న మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి, రూ.4 కోట్లతో చేపట్టనున్న డబుల్ బీటీ రోడ్డు విస్తరణ పనులకు, రూ.2 కోట్లతో నిర్మించనున్న దోబీఘాట్ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 19 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం గ్రేడ్- 4 కార్యదర్శులుగా మారుస్తూ ఇచ్చిన ఉత్తర్వు కాపీలను అందజేశారు. మండలంలోని పాటిమట్లలో రూ.18 లక్షలతో నిర్మించే మిషన్ భగీరథ ట్యాంక్, పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. నియోజకవర్గంలోని మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీల అభివృద్ధికి మంత్రి కేటీఆర్ సహకారంతో ఇప్పటికే రూ.20 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయించానని, ఇటీవల మరో రూ.10 కోట్ల చొప్పున రెండు మున్సిపాలిటీలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బి. వెంకటయ్య, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి, కారుపోతుల శిరీష్‌శ్రీనివాస్, లెంకల సుజాతవేణు, మలిపెద్ది రజితరాంరెడ్డి, వనం స్వామి, దబ్బెటి విజయరమేష్, కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ, ఎండి.అబ్దుల్ నబీ, ఎండి. షాహీన్ సుల్తానా, కమిషనర్ సి.శ్రీకాంత్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, డీపీవో సునంద, డీఎల్ పీవో యాదయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర, ఏఈ సురేష్, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, సర్పంచ్ మల్లేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, ప్రధానకార్యదర్శులు గిరగాని శ్రీనివాస్, గజ్జి మల్లేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, మర్రి అనిల్‌కుమార్,బయ్యని పిచ్చయ్య, కందుల విక్రాంత్, మల్లం అనిత, దబ్బెటి శైలజ, కట్టా ఇంద్రాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పర్యటన నేపథ్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు నిరసనగా ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పర్రెపాటి యుగంధర్ ప్రకటించారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి మోత్కూర్ వస్తున్న యుగంధర్ ను ఆత్మకూరు(ఎం) లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజులను పోలీసులు అరెస్టు చేసి రామన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే పనుల శంకుస్థాపన పూర్తి చేసుకుని అడ్డగూడూరు వెళ్తుండగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమీపంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు ప్లకార్డులతో ఎమ్మెల్యేకు నిరసన తెలిపేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, పల్లపులెవి.శ్రీరామ్, మత్స్యగిరి, కూరెళ్ల కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇటీవల నేరేడుచర్లలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థికి దాతల ద్వారా సేకరించిన రూ.44 వేల ఆర్థిక సహాయాన్ని పోకబత్తిని రాజేష్ బాధితులు అందించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రాంపురంకు చెందిన అంకం సాగర్ డిగ్రీ సెకండియర్ చదువుతున్నాడు.అతను వారం కింద రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుండి ఆటో ఢీ కొట్టింది.ఆ ప్రమాదంలో అతడి కుడి మో చేయి విరిగి చలనం లేకుండా పోయింది. హైదరాబాదులోని ప్రయివేట్‌హాస్పిటల్లో ఆపరేషన్ జరిగింది.అయినప్పటికీ అది సక్సెస్ కాకపోవడంతో నిమ్స్ లో చేర్చగా అతనికి ప్లాస్టిక్ సర్జరీ చేయాలని అందుకు 4 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పగా, విషయం తెలుసుకున్న పోకబత్తిని రాజేష్ స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ద్వారా రూ. లక్ష ఎల్‌ఓసీని ఇప్పించారు. తన మిత్రులు, రాజకీయ నాయకులకు, బంధువులు , విషయం తెలపగా వారు స్పందించి ఇచ్చిన మొత్తాన్ని బాధితునికి అందజేశారు.

టికెట్ కోసం దరఖాస్తు చేసిన నివేదితరెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం సాగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కంకణాల నివేదితరెడ్డి హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం దరఖాస్తు చేసుకుంన్నారు. దాంతో పాటు ఆమె మండలంలో చేసిన కార్యక్రమాలపై రాష్ట్ర పెద్దలతో మాట్లాడారు. సాగర్‌లో బిజేపి తరుపున మొట్ట మొదటి దరఖాస్తును నివేదితరెడ్డి అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరికపై సబ్దత ఎందుకో..?

- చింతల, జిట్టా పర్యటనలు జోరు
- ఊహలకే పరిమితమైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి







నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు నేరుగా ప్రకటన చేయకున్నా ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ సొంత పార్టీపై నాయకులపై విమర్శన అస్త్రాలను సంధించిన భువనగిరి నియోజకవర్గంలో పట్టు ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరికపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఆ పార్టీలో నాయకులలో, కార్యకర్తలలో సబ్దత నెలకొని ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేయదలచుకున్న డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తనను భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీలో పని చేయకుండా గ్రూపులు కడుతూ ఇబ్బందులు గురిచేస్తున్నారని కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన విషయం మనకందరికీ తెలిసినదే.భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఒక్కసారిగా శూన్యం కనబడ్డది. ఆ సమయంలో చింతల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరిన డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై నేరుగా విమర్శలు చేశారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ బలిష్టంగా తయారు కావడంతో పాటు ప్రజలు అటువైపు చూస్తున్న సమయంలో కార్యకర్తలను నాయకులను నట్టేట ముంచి పోవడం బాధాకరమని విమర్శించారు. కాంగ్రెస్ క్యాడర్ నాయకులు అవసరం లేదని తను అండగా ఉంటానని చెప్పకనే చెప్పారు. తన సొంత పనుల కోసం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ మారాడని ఆరోపణలు చేశారు.బీఆర్ఎస్ తన సేవలను ఉపయోగించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు.భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడం లేదని సొంత కాంట్రాక్టు పనులకు మొగ్గు చూపుతున్నారని విమర్శించారు.బినామీ పేర్లతో భువనగిరి గుట్టలను తోలచి వేసి ప్రకృతి పర్యావరణాన్ని దెబ్బతీస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగిపోయాడన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన అక్కడ గొంగలిగా మారిందన్నారు. ఒక్కసారిగా వివిధ రాజకీయ పార్టీలలో ఈ అంశాన్ని ప్రస్తావించే విధంగా ఘాటైన విమర్శలు చేశారు నియోజకవర్గం రాజకీయ పరిణామాలలో మార్పు వస్తుందని అంచనా వేసే విధంగా మీడియా ద్వారా తన ప్రసంగాలు చేశారు. అదే తరహాలో బీజేపీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు బీఆర్ఎస్‌తో లోపాయ కార్యకర్తలు పెట్టుకున్నారని ఆరోపణలు చేశారు.అందులో భాగంగా లిక్కర్ స్కామ్‌లో ఉన్న కవితను అరెస్టు చేయడం లేదని ,ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భువనగిరి ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని నియోజకవర్గంలో బినామీ పేర్లతో నాణ్యతలేని నాసిరకం పనులు చేయిస్తున్నాడని విమర్శించారు.బస్వాపురం ప్రాజెక్టు చిన్న నీటి పారుదల పనులు పూర్తి కాలేదన్నారు. తను పోరాటం చేసిన ఫలితంగా కదలిక వచ్చిన ఎమ్మెల్యే పనులు చేయించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. గతంలో నిమ్స్ ప్రస్తుతం ఎయిమ్స్ లో సౌకర్యాలు కల్పించాలని తను పోరాటం చేశానని తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడడం బీఆర్ఎస్ పై విమర్శలు చేయడం త్వరలోనే వీరిద్దరూ కాంగ్రెస్‌లో చేరనున్నట్లు పెద్దఎత్తున ప్రచారం జరిగింది.కేసీఆర్ కూతురు కవితపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని బహిరంగంగానే రాజగోపాల్‌రెడ్డి విమర్శలు చేశారు. వీరు నియోజకవర్గంలో పోటాపోటీగా పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. తమకు ఉన్న క్యాడర్‌ను దగ్గర తీసే పనిలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని వివిధ స్థాయిలో ఉన్న నాయకులను కార్యకర్తలకు నేరుగా ఫోన్లు చేసి పలకరింపులు చేసి తమ ఉన్న పార్టీల నుండి బయటికి వస్తున్నట్టు తెలిపారు.తమకు పద్ధతి ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే ,బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్నట్టు ప్రచారం ఉన్నది. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో క్యాడర్ ఉన్న రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరితే కాంగ్రెస్‌కు మరింత బలం పెరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.బీజేపీ కార్యక్రమాలలో పాల్గొనకుండా వేచి చూస్తున్నారు. నియోజకవర్గంలో ముగ్గురు బలమైన నాయకులే. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీలకు భువనగిరి నియోజకవర్గం ఆలేరు నియోజకవర్గం కేటాయించాలని కోరుతుండడంతో బీసీ నాయకులు బీబీనగర్‌కు చెందిన పంజాల రామాంజనేయులు భువనగిరి మండలానికి చెందిన పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ప్రమోద్‌కుమార్, టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ కాంగ్రెస్ నియోజకవర్గ టికెట్ ఇప్పించాలని కోరుతూ కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాద కోసం వారిని కలుస్తున్నారు.ఇలాంటి రాజకీయ పరిణామాలు భువనగిరి నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లో ఉండడంతో క్యాడర్లో పూర్తిస్థాయి సబ్దత ఉంది. వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరే విషయంపై ఆచితూచి అడుగులు వేస్తున్నారు.సొంత పార్టీ వాళ్ల తమ అనుకూలమైన నాయకులు వస్తే పార్టీలో ఉంటామని లేకపోతే ఇతర పార్టీలో చేరే అవకాశాలను ఆలోచిస్తామని చెప్తున్నారు. క్యాడర్ వెళ్లకుండా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు అదేవిధంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలో కాంగ్రెస్ క్యాడర్ కు భరోసా కల్పిస్తున్నారు తను చేరుతానని సెప్టెంబర్ రెండు లేక అదే నెలలో తన క్యాడర్‌తో మీటింగ్ పెట్టే అవకాశాలు ఉన్నాయి. జిట్ట బాలకృష్ణారెడ్డి నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాన్ని నిర్మించడంతోపాటు క్యాడర్‌ను చెక్కుచెదరకుండా చూసుకుంటున్నారు.

వార్డులల్లో పర్యటించిన ఎమ్మెల్యే చిరుమర్తి



నవతెలంగాణ- చిట్యాలటౌన్

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మార్నింగ్ వాకింగ్‌లో భాగంగా సోమవారం ఉదయం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 2వ వార్డులలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన ఈ వార్డులలో పెండింగ్లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం 9వ వార్డులో ఐదున్నర లక్షల వ్యయంతో బైరు సత్తయ్య ఇంటి నుండి చిలువేరు మారయ్య ఇంటి వరకు ఓపెన్ డ్రైనేజీ పై ఫ్రీ కాస్ట్ స్లాబులు నిర్మించే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ జడల ఆది మల్లయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ మెండే సైదులు, మున్సిపల్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలువేరు మౌనిక శేఖర్, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు, కోనేటి ఎల్లయ్య, జిగిని బిక్షంరెడ్డి, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు ఎమ్మెల్యేకు నిరసన సెగ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

జై కేసారం గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కాంగ్రెస్,సీపీఐ(ఎం) పార్టీల నాయకులు,కార్యకర్తలు అడ్డుకొని గత ఎన్నికల ముందు శిలాఫలకం వేసిన పనులే అభివృద్ధి పనులు చేయలేదు...ఇప్పుడు మళ్లీ ఎందుకు వచ్చావని నిలదీశారు.ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పుడు ఇచ్చిన హామీలు,వేసిన శిలాఫలకాలు వేసిన పనులు చేసి వచ్చే ఎన్నికలకు మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతానని లేని పక్షంలో మీ ఊరికి రానని చెప్పారు.గతంలో వేసిన పనులకే దిక్కులేదు.. ఇప్పుడు మళ్లీ ఎలా చేస్తారని బీఆర్ఎస్, కాంగ్రెస్,సీపీఐ(ఎం)నాయకులు, కార్యకర్తలు మధ్య కొంత సేపు వాగ్వివాదం నెలకొంది.ఇరు వర్గాల వారికి ఎమ్మెల్యే సర్దిచెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

'గులాబీ జెండాతో ప్రజల జీవితాల్లో వెలుగులు'

నవతెలంగాణ-దేవరకొండ

గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం దాసరినేమిలిపూర్ గ్రామానికి చెందిన బషీర్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ సలహాదారుడు మాధవరం జనార్ధన్‌రావు, మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, జంగిర్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ కాంగ్రెస్‌లో అంతర్మథనం

- హస్తవాసి ఎవరో...?
- టికెట్ కోసం పదిమంది దరఖాస్తులు
- బలంగా పోటీ పడుతున్న అభ్యర్థులు నలుగురు
- అధిష్టానం మద్దతు కోసం పోటాపోటీగా ఫైరవీ









నవతెలంగాణ-దేవరకొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కీలకమైన నియోజకవర్గం దేవరకొండ. ఎస్టి రిజర్వ్ స్థానమైన ఈ నియోజకవర్గం కాంగ్రెస్ ,కమ్యూనిస్టు పార్టీలకు కంచుకోట .అలాంటి నియోజకవర్గంలో గులాబీ జెండా హవా నడుస్తుంది .2014 ఎన్నికలలో వామపక్షాల అభ్యర్థిగా ఎర్రజెండాపై గెలిచిన రమావత్ రవీంద్ర కుమార్ 2016లో కారెక్కారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికలలో జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేశారు. వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రవీంద్ర కుమార్ పై ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు రవీంద్ర కుమార్ కు వ్యతిరేకంగా అసమతి కూడా తీవ్రంగా ఉంది. దీంతో దేవరకొండ లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమాతో నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ పై ఆశావాహుల్లో అంతర్మాదనం నెలకొంది. టికెట్ కోసం పది మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎవరికి వారు టికెట్ తమదంటే ,తమదే అనే ధోరణిలో ఉన్నారు. నలుగురు అభ్యర్థులు బలంగా పోటీ పడుతున్నారు .తమకు అధిష్టానం ఆశీస్సులు ఉన్నాయని ,తనకే టికెట్ వస్తుందని గెలిచే నేతను నేనే అనే మేకపోతు గాంబిర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మరో పక్క ఎవరికి వారే లోలోన టెన్షన్ పడుతున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో కొంతమంది తనకు టికెట్ రాకున్నా, తాను సూచించిన వారికి ఇవ్వాలని మరికొందరు వాదన లేవనెత్తడంతో పదిమంది అభ్యర్థులలో నలుగురు తీవ్రంగా టికెట్ కోసం పోటీ పడుతున్నారు. నలుగురు ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించు కుంటుండడంతో ఎవరికి టికెట్ దక్కుతుందోనన్న ఆసక్తి ఓటర్లలో మొదలయ్యింది. దేవరకొండ నియోజకవర్గానికి ప్రస్తుతం ఎమ్మెల్యే గా రమావత్ రవీంద్ర కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు .2018 ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గం లో ప్రధాన పార్టీలైన బి ఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ నెలకొనగా కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ పై బి ఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి సిపిఐ, కాంగ్రెస్ బలంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2014లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ మద్దతుతో సిపిఐ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ గెలుపొందారు. 2016లో రవీంద్ర కుమార్ బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 లో జరిగిన ఎన్నికలలో సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పోటీ చేసినప్పటికీ బి ఆర్ఎస్ అభ్యర్థి రవీంద్ర కుమార్ 38 వేల మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుతం నియోజకవర్గంలో బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బలంగా ఉన్నప్పటికీ సిపిఐ ఓటు బ్యాంకు అభ్యర్థుల గెలుపు, ఓటములను ప్రభావితం చేసే పరిస్థితి ఉంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య గట్టి పోటీ ఉండగా కాంగ్రెస్ నుండి పోటీ చేయడానికి ఆశావాహుల సంఖ్య పెరిగింది. వరుసగా రెండు పర్యాయాలు రవీంద్ర కుమార్ ఎమ్మెల్యేగా పనిచేయడం కొంత వ్యతిరేకత ఉండడం, బి ఆర్ఎస్ పార్టీలో అసమ్మతి కూడా తోడు కావడంతో కాంగ్రెస్ టికెట్ ఎవరిదైనా వారిదే గెలుపు అన్న భావన టికెట్ ఆశిస్తున్న వారిలో ఆశ నెలకొంది. ప్రస్తుతం కాంగ్రెస్ నుండి మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, 2014లో టిడిపి పార్టీ నుండి పోటీ చేసి కేవలం నాలుగువేల ఓట్ల తేడాతో ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కేతావత్ బిల్య నాయక్, విద్యార్థి నాయకుడిగా ఎన్ ఎస్ యు ఐ లో ఎదిగిన అఖిలభారత ఆదివాసి కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ లు టికెట్ ఆశిస్తుండగా ,వీరితో పాటు డాక్టర్ రవి నాయక్ ఫౌండేషన్ పేరుతో స్వచ్చంద సేవా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న ఆదివాసి కాంగ్రెస్ మేఘాలయ స్టేట్ ఇంచార్జి డాక్టర్ రవి నాయక్ కూడా కాంగ్రెస్ టికెట్ను ఆశిస్తున్నాను. వీరితో పాటు సినీ హీరో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయి కాంగ్రెస్ పార్టీలో చేరిన వడ్త్యా రమేష్ నాయక్ టికెట్ కోసం పోటీ పడుతున్నారు . అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ను ఓడించాలంటే ప్రజా బలంతో పాటు, డబ్బులు కూడా ఉండాలని ఆ డబ్బులను సమకూర్చే సత్తా ఉన్న నాయకులకే టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న మరికొందరు అధిష్టానానికి సూచించినట్లు తెలిసింది. పార్టీలు మారిన, మారుతున్న వారికి టికెట్ ఇవ్వద్దని, మాకు టికెట్ ఇవ్వకపోయినా, మేము సూచించిన అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని అధిష్టానం ముందు ఉంచినట్లు సమాచారం.

టిక్కెట్టు గెలుపు పై ఎవరి ధీమా వారిదే...

దేవరకొండ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ ముందు వరుసలో ఉన్నారు. గత ఎన్నికలలో పోటీ చేసి రెబల్స్ బెడదను ఎదుర్కొని ఓటమిపాలైన బాలు నాయక్ కి నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డికి మొదటి నుండి శిష్యుడుగా ఉంటున్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ టికెట్ల విషయంలో తుది నిర్ణయం జానారెడ్డిదే కాబట్టి టికెట్ తనకే వస్తుందన్న ధీమాలో బాలు నాయక్ ఉన్నారు. ఆర్థికంగా లేకపోయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమా లను ఆయన ముందుండి నడిపిస్తారు . గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి జెడ్పిటిసిగా గెలుపొంది బి ఆర్ఎస్ పార్టీలో చేరి జిల్లా పరిషత్ చైర్మన్ గా కావడం కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోయింది .అది ఆయనకు మైనస్ గా మారే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది .దేవరకొండ కాంగ్రెస్ బరిలో ఎవరున్నా అధిష్టాన నిర్ణయం మేరకు పని చేస్తానని చెప్తున్నా.... పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డితో టిడిపిలో కలిసి పనిచేయడం, 2014లో టిడిపి టికెట్ ఆయనే ఇప్పించడం, ఆ ఎన్నికలలో స్వల్ప తేడాతో రవీంద్ర కుమార్ చేతిలో ఓడిపోవడం వంటి అంశాలలో ఏ ఒక్క ఛాన్స్ అయినా కలిసి రాకపోతుందా అని టికెట్ కోసం ఎదురుచూస్తున్నారు .ఎన్ఎస్ యు ఐ లో పనిచే స్తు దేవరకొండ మండలం లో ఎంపీటీసీగా, రియల్ ఎస్టేట్లో కొద్ది కాలంలోనే ఆర్థికంగా నిలదుక్కుకున్న నేనావత్ కిషన్ నాయక్ టికెట్ ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పెద్దలు, జిల్లా రాజకీయాలను శాసించే ఒకరిద్దరు నేతల అండదండలు తనకున్నాయని టికెట్ నాదే అనే ధీమా ఆయన అనుచరులు వ్యక్తపరుస్తున్నారు. .ఒకవేళ మహిళకు టికెట్ ఇవ్వాలని అధిష్టానం భావిస్తే దేవరకొండ మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ తన భార్య నేనావత్ ప్రవళికకు ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకున్నారు. స్థానికుడు, విద్యావంతుడు డాక్టర్ రవి నాయక్ కూడా ఈసారి కాంగ్రెస్ తరపున నియోజకవర్గ టికెట్ను ఆశిస్తున్నారు. ఆదివాసి కాంగ్రెస్ మేఘాల స్టేట్ ఇన్చార్జిగా, ఏఐసీసీ పెద్దలతో దగ్గర సంబంధాలు ఉండడంతో టికెట్ తనకే వస్తుందన్న ఆశాభావం డాక్టర్ రవి నాయక్ వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం పెద్దల హామీతో నియోజకవర్గంలో చురుగ్గా పార్టీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు .దేవరకొండ నియోజకవర్గం లో నాలుగు రోజులలో సీఎల్పీ బట్టి విక్రమార్క పాదయాత్ర సమయంలో బాలు నాయక్, కిషన్ నాయక్, డాక్టర్ రవి నాయక్ ,వర్గాలుగా విడిపోయి పాదయాత్రలో తోపులాటలు, పిడుగు దులు, మైకులు లాక్కోవడం, వంటి సంఘటనలు అధిష్టానాన్ని ఒకింత అసహనానికి గురిచేశాయి. పాదయాత్రలో వర్త్య రమేష్ నాయక్ సీనియర్ నాయకునిగా ,మౌనంగా ఉండడం బట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ పెద్దల దృష్టిలో పడ్డాడు. ఇది ఆయనకు ప్లస్ కావడంతో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న కొందరు తన టికెట్ ఇవ్వకున్నా రమేష్ ఇవ్వాలని సూచించినట్లు నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. కేంద్ర అధిష్టానానికి పంపే ముగ్గురిలో రమేష్ ఉన్నట్లు సమాచారం.

వికలాంగుల సంకల్పం గొప్పది

- ప్రభుత్వవిప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వికలాంగుల సంకల్పం గొప్పదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలో వికలాంగులకు ప్రొసిడింగ్ కాపీలను ఆమె అందజేసి మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల కోసం భవిత్ స్కూళ్లు ఏర్పాటు చేశామన్నారు.వారికి విద్య ,ఉపాధి,ఉద్యోగ అవకాశాల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.నియోజకవర్గంలోని ఇండ్లు లేని వికలాంగులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను స్వాగతిస్తున్నామని, ఇంకా ఎంతో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, వర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీర్డీఓ నాగిరెడ్డి, పురపాలక సంఘం చైర్మన్, వస్పరి . శంకరయ్య,వైస్‌చైర్మన్ మురిగాడు,మాధవి.వెంకటేష్,ఎంపీడీవో జ్ఞానప్రకాష్, ఎంఈఓ.సలీం, మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పాషికంటి. శ్రీనివాస్, పత్తి.వెంకటేష్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో సోమవారం, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదగా 17 మంది గొల్లకురుమలకు గొర్రెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు కావాలని దరఖాస్తు చేసుకుని, డీడీలు కట్టుకున్న వారందరికీ మాత్రమే గొర్రెల పంపిణీ చేస్తామని, ఇక్కడ పార్టీలతో సంబంధం లేకుండా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతులకు నచ్చిన గొర్రెలను ఎంచుకునే విధంగా మార్కెట్ కు తీసుకువెళ్లి ఎంచుకునే విధానాన్ని ఈ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. గొర్రె పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది, ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు.ఆలేరు నియోజకవర్గం లో 2200 యూనిట్లు టార్గెట్ ఉన్నదని, అందులో ఈ నెల ఆఖరి వరకు 350 యూనిట్లు పూర్తి చేస్తామన్నారు. ఇంకొక 450 యూనిట్లకు బడ్జెట్ వచ్చి ఉన్నది ఇంకా కొన్ని రోజుల్లో వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, ఉపసర్పంచ్ వీరవెల్లి రెడ్డి, జడ్పిటిసి అనురాధ బీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మొగిలిపాక రామచందర్, సీనియర్ నాయకులు ఆరె స్వామి గౌడ్, కొక్కలకొండ యాదగిరి,గడ్డం దేవేందర్, బండ యాదగిరి, కోల మల్లేష్ గౌడ్, నమిలె రమేష్, మొగిలిపాక ఉప్పలయ్య, కుండె ఆంజనేయులు, కారోబార్ నర్సింహులు యూత్ నాయకులు కుండె శ్రీశైలం, గొర్లకాపారుల సంఘం అధ్యక్షులు కుండె రాములు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గొల్లకురుమ సంఘం తరుపున ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను కాపాడుకోవాలి

- ట్రస్మా అడ్వయిజర్ డాక్టర్ సునీతరామ్‌మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



భారతదేశం శక్తివంతంగా నిర్మాణం కావాలంటే మహిళలు, బాలికలను కాపాడుకోవాలని ట్రస్మా అడ్వయిజర్ డాక్టర్ సునీతరామ్ మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పీబీ గార్డెన్స్ లో యువసంఘర్షణ ఫౌండేషన్ ఛైర్మన్ అనుమోజు రామాచారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ చైతన్య ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబంలో తల్లిదండ్రులు చిన్నప్పటి నుండే తమ పిల్లలకు కుటుంబ వ్యవస్థపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరిని గౌరవించే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు. యువతీ యువకులు ఈ దేశం కోసం సన్మార్గంలో నడవాలంటే గురువుల పాత్ర అతి ముఖ్యమైందని తెలిపారు. అనంతరం డాక్టర్ సునీతరామ్‌మోహన్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వివేకానంద కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్, సుదర్శన్, బాతరాజు సంపత్, చినుకని కార్తీక్, జ్యోతి, నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వట్టె జానయ్యపై అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి



సూర్యాపేటరూరల్: ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ ఛైర్మెన్ వట్టె జానయ్యయాదవ్‌పై ఉన్న అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని ఖమ్మం జిల్లా నగర రూరల్ అర్బన్ తాపీ మేస్త్రి సంఘం నాయకులు కుమ్మరికుంట్ల నారాయణ డిమాండ్ చేశారు.సూర్యాపేట మున్సిపాలిటీపరిధిలోని సోమవారం గాంధీనగర్‌లోని వట్టె జానయ్యనివాసంలో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే అగ్ర కుల నాయకులను ఎదిరిస్తే అక్రమ కేసులు పెడతారని ధ్వజమెత్తారు. పదేండ్లుగా కనబడని అక్రమాలు మంత్రిని విమర్శిస్తే అక్రమాలు కనబడ్డాయని ప్రశ్నించారు. అధికార బలంతో పెట్టిన అక్రమ కేసులు ఎప్పటికీ నిలబడవని ప్రజాదరణ పొందిన వ్యక్తి ఒక్క వట్టె జానయ్యయాదవ్ మాత్రమేనన్నారు.బీసీలను అణగతొక్కాలని చూస్తే రానున్న ఎన్నికల్లో బీసీల దా మ్మేందో చూపిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సుతారి మేస్త్రి ల సంఘం అధ్యక్షులు కుమ్మరి కుంట్ల వెంకటనారాయణ. అనిశెట్టి శంకరయ్య , గుడిపాటి ముత్యాలు.ఎల్లయ్య. సుంకర వెంకటనారాయణ,గోపాలు ,వెంకన్న, నాగేశ్వరరావు, జానయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

• బీజేపీ ఎన్నికల వ్యవహారాల ఇన్‌చార్జ్జి ఈటల రాజేందర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం కేసీఆర్ ప్రజలకు ఉద్యమ సమయంలో, ఎన్నికలలో ప్రచార సభలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల ఇన్చార్జ్ హుజురాబాద్ ,శాసనసభ్యులు, ఈటల రాజేందర్ అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్య నారాయణ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా ఏఎన్ఆర్ గార్డెన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పక్కనే యాదగిరి



గుట్ట, జాతీయస్థాయిలో చిరస్థాయిగా నిలవాలని కేసీఆర్ కట్టించాడని, ప్రాంగణం గట్టిగా వర్షం పడితేనే కూర్చోలేని పరిస్థితి నెలకొందన్నారు.వ్యాపారులను, పేదలను రోడ్డున పడేశాడని చెప్పారు. రైతుల భూమిగుజుకున్నాడని,. వాసాలమర్రి లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేశాడన్నారు. పేదవాళ్ల ఇళ్లల్లో 50 ఏళ్లకే ముసలి ముఖం పడుతున్నదని, భర్తలు చనిపోయిన వారికి సంవత్సరాలు అయినా పెన్షన్ లేదని ఆరోపించారు.ఎన్నికలు వచ్చినప్పుడే ముఖ్యమంత్రికి ప్రజలు గుర్తొస్తారన్నారని,.ఓట్లు వేసేదాకా ఓడమల్లప్ప ,ఓట్లు అయిపోయాక బోడ మల్లప్పగా ప్రజలను చూస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్, చిరిగే. శ్రీనివాస్, మట్టిపల్లి. శ్రీనివాస్, కదూరి. అచ్చయ్య, ఏఎన్ఆర్ నర్సింహారెడ్డి, పల్లెపాటి. సత్యనారాయణ, నరేందర్, శ్రీధర్ , లక్ష్మీనారాయణ, బాల్రెడ్డి , మాలారెడ్డి, సముద్రాల కల్పన, ఎల్లేష్, వనజ రామ్ రెడ్డి,సిహెచ్. శృతి పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని వినతి

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ సోమవారం మోత్కూరు వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, భాస్కర్ ఉన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని జాల గ్రామంలో ముఖ్యమంత్రి మానస పథకం కల్యాణలక్ష్మి ద్వారా నలుగురు లబ్దిదారులకు సోమవారం స్థానిక సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.ఠాకూర్ మహేశ్వర్, కాకర్ల స్రవంతి, కొల్లూరి పద్మ, ఠాగూర్ విజయలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంధమల్ల నర్సింహులు, ఎస్సై సుధాకర్‌రెడ్డి, ఆర్ ఐ సలీం, కొన్యాలమల్లారెడ్డి,కొన్నియాల పరమేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్ ఉత్తర్వుల మంజూరు పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వికలాంగులకు 3016 నుండి 4016 రూపాయలు పెంచిన ఆసరా పెన్షన్ ఉత్తర్వుల మంజూరు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల శ్రీశైలం, మాజీ. సర్పంచ్ తమ్మలి ఆశయ్య, బండి నరేందర్ గౌడ్, వార్డుసభ్యులు బండిరజితరాజు, బండి సత్యనారాయణ,అందె నరేష్, కోఆప్షన్‌సభ్యులు అందె.నాగార్జున, దూపటి. మల్లేష్, దూపటి.వెంకటేష్ ,బండి.మల్లయ్య, దూడల. బాలమణి,తిప్పబత్తిని.వసంత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

జాతీయ,రాష్ట్ర,జిల్లా, మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపద్యాయులందరికి అభినందనలు.మీ కృషి మరింత పెరగాలని కోరుకుంటున్నా. రాష్ట్రంలో విద్యకు ఏటేటా బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోతున్నాయి.ఉపాధ్యాయులు పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ లేక పాఠశాల పరిశుభ్రతకు ఇబ్బందులకు గురైతున్నారు.ఈ ఉపాధ్యాయ దినోత్సవం నుండి అయిన పాఠశాలల అభివృద్ధికి సరియైన నిర్ణయం తీసుకొని ,పాఠశాలల్లో ఉపాధ్యాయుల కోరత లేకుండా చూడాలి.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు నిధులు పెంచి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి.

బొల్లం మణికంఠయాదవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చివ్వెంల

యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు, యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు బొల్లం మల్లేష్‌యాదవ్ ప్రథమ పుత్రుడు బొల్లం మణికంఠ యాదవ్ 17వ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని దూరాజ్‌పల్లి లో గల ఆలేటి ఆటం వరల్డ్ మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనాథలకు పండ్లు, పంపిణీ చేసిన అనంతరం కేక్‌కట్ చేసి, అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కటికరెడ్డి సుదీర్‌యాదవ్, ఐటిపాములమణికంఠాచారి, మాదనబోయిన మనోజ్ యాదవ్, కొయ్యలఉదయ్‌కుమార్,తూముసురేష్, బైరగోనివిజయ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ప్రజలను మభ్యపెట్టి మాటలతో మోసం చేసిన పార్టీలను ఓడిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని భీమనంపల్లి రూ.4.50కోట్లతో నిర్మించిన బ్రిడ్జి రూ.12.60 వేలతో వైకుంఠధామం ఐదు లక్షల నిధులతో కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం చేశారు కనుముక్కల గ్రామంలో 8 లక్షల రూపాయలతో కళాదామం లక్షల జడ్పీ నిధులతో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి సందర్భంగా మాట్లాడుతూ పోచంపల్లి మండలానికి కోట్లాది రూపాయల తో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.అనంతరం జూలూరు గ్రామం నుండి సుమారు 50 మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి,ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోటపుష్పలత, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి ఎంపీటీసీ బత్తుల మాధవి రావుల శేఖర్ రెడ్డినోముల ఉపేందర్ రెడ్డి సామ రవీందర్ రెడ్డి బాల నరసింహ వాటి బుచ్చిరెడ్డి జూలూరు గ్రామ సర్పంచి రేణుక నరసింహ ఎంపీటీసీ శంకరమ్మఉపసర్పంచ్ ఆయా గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని జాలుకాల్వ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ చట్టంలో మంజూరైన 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి ఎంపీపీ నూతి రమేష్‌రాజ్ నిర్మాణపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ మద్దెల సందీప్, గూడూరు శివశాంత్‌రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, ఏఈ సుగుణాకర్‌రావు పాల్గొన్నారు.

వికలాంగుల సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్‌పీఆర్డీ చౌటుప్పల్ ఆర్డిఓ డివిజన్ స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. సోమవారం మండలంలోని నారాయణపురం,గుడ్డి మల్కాపురం, చిమిరియాల గ్రామాల్లో ప్రచార కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడారు.వికలాంగుల పెన్షన్ పెంపు, అంత్యోదయ రేషన్ కార్డులు,సబ్సిడీ రుణాలు పెంపు,వివాహ ప్రోత్సాహం రూ.1.25 లక్షల పెంపు,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఐదు శాతం వాటా,21 రకాల వైఖల్యం ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. ఎన్ పీ అర్ డి ఆధ్వర్యంలో వికలాంగుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి సంస్కృత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12న చౌటుప్పల్ పట్టణ కేంద్రాల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నామినేటెడ్ పోస్టులో వికలాంగుల రిజర్వేషన్ కల్పించాని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిట్ట శ్యాంసుందర్,జిల్లా కమిటీ సభ్యులు జోకు స్వామి,మండల నాయకులు బాకారం కృష్ణ,శిఖలమెట్ల మధు, వీరమల్ల వెంకటేష్,గాదె శ్రీను,సుర్వి వెంకటేశం,అంశమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన నాగేల్లి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ ఏర్పాటుచేసిన రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బద్దం సంజీవరెడ్డి, లోడవెంకటేష్, మీసాల సుధాకర్, బంగారి మహిపాల్, బందారపు రవీందర్‌గౌడ్,నేలపట్లసత్తయ్య,కాసోజీ అనంతచారి,పబ్బు రవీందర్,నర్రా రవి, సుధాకర్, పబ్బతి వెంకటేష్,మీసాల చింటూ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాక గ్రామంలో ఈ నెల 8,9,10వ తేదీలలో నిర్వహించనున్న బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం, గ్రామదేవతల బోనాల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,మాజీ ఎంపీటీసీ రమేష్,భిక్షపతి, సత్యారా ములు,మల్లేష్, వెంకన్న,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంట బీమాపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం నల్గొండ కోపరేటివ్ బ్యాంకు ఆలేరు వారు రైతులకు పంటబీమా కార్యక్రమంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు బ్యాంకులో పంట రుణాలు ఏ విధంగా తీసుకోవాలి ఎప్పుడు ఎప్పుడు కట్టాలి అనే అంశంపై చర్చించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం ,పంచాయతీ కార్యదర్శి ఇందిరా, వార్డు సభ్యులు నాయకులు బండి నరేందర్ ,రాజు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10, 11వతేదీల్లో ముత్యాలమ్మ జాతర

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతరను ఈనెల 10, 11వ తేదీలలో నిర్వహించాలని ముత్యాలమ్మ జాతర కమిటీ సమావేశం నిర్ణయించింది. 10వ తేదీన ముసలి ముత్యాలమ్మ 11వ తేదీన వయసు ముత్యాలమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా 14వ తేదీ కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ తెలియజేసింది. పట్టణ ప్రజలు ఈ జాతరలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు టీవీ5 విలేకర్ జూకంటి అనిల్ జన్మదిన వేడుకలను సోమవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,నాయకులు సత్యరుషి,నర్సింలు,రాములు,యాదగిరి, రమేష్,భిక్షపతి, శ్రవణ్, గణేష్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ వర్కింగ్ మండలప్రెసిడెంట్ సిరిగిరిసాగర్ ఆధ్వర్యంలో శర్బనాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు.అధ్యక్షులు ఎదు లింగయ్య, ఎదు వెంకటేష్, వట్టేపు. సత్యనారాయణ, ఎదు. అంజయ్య, ఎదు. నర్సింహులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వట్టేపు వెంకటేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో మునగాల మండలంలోని వెంకటరాంపురం, సీతానగరం గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. పార్టీలో చేరిన వారు జిల్లెపల్లి వెంకటేశ్వర్లు, బుసి శంకర్, జిల్లా పెల్లి నరేష్, బాణాల నాగయ్య, ఉపేందర్, శ్రీను, మంగళగిరి సోమయ్య, రమేష్, సైదులు, విక్రమ్ కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్, సొసైటీ చైర్మెన్ సీతారాములు, సర్పంచ్ రమ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు బూసి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కురవడంతో రైతుల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలో సోమవారం ఉదయం ఉరుములు, మెరుపులతో, చలిగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రైతులు ,రైతు కూలీలతో ,వరి చేలలో ముదురు,ఒడిపెలి ఇస్తుండడంతో ఈ వర్షం కారణంగా ఎంతో ఉపయోగంగా, వర్షంతో నత్రజని, భాస్వరం లభిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, (యాదాద్రి భువనగిరి జిల్లాను అనుకొని ఉన్న), జనగాం, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అటు ఏపీలో రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నకిరేకల్

ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని తాటికల్ గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ వేర్వేరుగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, ముదిరాజ్లు పాల్గొన్నారు.

శివ సాయి భవానికి న్యాయం చేయాలి

•నిర్లక్ష్యంగా వైద్యం అందించిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్‌

నిర్లక్ష్యంగా వైద్యం అందించి తన కూతురు కట్ట శివ సాయి భవాని (17) మరణానికి కారణమైన డాక్టర్‌ విటల్‌ బాబుపై చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని తండ్రి కట్ట వెంకటేశం డిమాండ్‌ చేశారు. నిర్లక్ష్యంగా వైద్య సేవలందిస్తున్న ఆస్పత్రిని వెంటనే సీజ్‌ చేయాలని కోరారు. డాక్టర్‌ విటల్‌ బాబుకు అనుకూలంగా వ్యవహరిస్తూ నేటికీ స్పందించని డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ కొండలరావు వైఖరిని నిరసిస్తూ సోమవారం శివ సాయి భవాని కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టరేట్‌ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిర్లక్ష్యంగా వైద్యం అందించిన డాక్టర్‌పై చర్యలు తీసుకుంటేనే తన కుటుంబానికి జరిగిన అన్యాయం మరో కుటుంబానికి జరగదని పేర్కొన్నారు. విట్టల్‌ ఆస్పత్రి డాక్టర్‌ విటల్‌ బాబు ఇచ్చిన వైద్యం వికటించే తన కూతురు మరణించిందని ఆరోపించారు. విటల్‌ బాబుకు సహకరిస్తున్న డీఎంహెచ్‌ఓ కొండలరావుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర జిల్లాలకు చెందిన నిపుణులైన



ప్రొఫెసర్‌తో పోస్టుమార్టం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ మాజీ కౌన్సిలర్‌ అంతటి సమాధానం, యాదాద్రి భువనగిరి జిల్లా అంబేద్కర్‌ సంఘం జిల్లా నాయకులు బల్లెం రామస్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్‌ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా అంబేద్కర్‌ సంఘం జిల్లా యువజన నాయకులు బల్లెం ఉదయ్‌ కుమార్‌, నంద చంటి, నిలిగొండ యాదయ్య, నిలిగొండ రాజు, గాలి మాణిక్యం, దేవేందర్‌, మహేష్‌, కట్టా విజయరాణి, రాజేశ్వరి, జ్యోతి, రమణి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన గిరి యాదయ్య అనారోగ్యంతో మరణించారు. మరణ వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చండూర్‌ బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షులు పాటల వెంకన్న ద్వారా కుటుంబ సభ్యులకు సోమవారం రూ.10వేల ఆర్థిక సాయం పంపించారు. ఈ సందర్భంగా వెంకన్న పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కస్తాల గ్రామ సర్పంచ్‌ మెండు ద్రౌపదమ్మ వెంకట్‌రెడ్డి, సింగిల్‌ విండో వైస్‌ చైర్మెన్‌ గుండమల్ల శ్రీనివాసులు, ఉపసర్పంచ్‌, ఉరుగుండ్ల వెంకన్న, కో ఆప్షన్‌ నెంబర్స్‌ మెండు బ్రహ్మానందరెడ్డి, మెరుగు అంజయ్య, మాజీ సర్పంచ్‌ బొమ్మరబోయిన వెంకన్న, గుండమళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు క్రీడా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

గ్రామీణ ప్రాంతాలలో యువతను క్రీడలలో ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రతి గ్రామపంచాయతీలో క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం క్రీడాకారులకు క్రీడ సామాగ్రిని కూడా అందించే కార్యక్రమాన్ని ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా సోమవారం నాంపల్లి మండలంలో సర్పంచులు, ఎంపీటీసీల సమక్షంలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత 32 గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నడుం బిగించి గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో ఇప్పటికే దేశం దృష్టిని ఆకర్షించిన తెలంగాణ ఇప్పుడు కేసీఆర్‌ స్పోర్ట్స్‌ కిట్లతో మరో సంచలనానికి తెరలేపబోతున్నదని అన్నారు. సీఎం కేసీఆర్‌ చిత్రంతో రూపొందించిన టీషర్ట్‌లను కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌, టెన్నికాయిట్‌, క్రికెట్‌ ఆడే 75 మంది క్రీడాకారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కన్వీనర్‌ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల పరిషత్‌ అభివృద్ధి అధికారి కే.శేషుకుమార్‌ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్‌

తిప్పర్తి మండలం సిలార్మియా గూడెం గ్రామానికి చెందిన పేద కుటుంబానికి భువనగిరి ఎంపీ, కాంగ్రెస్‌ పార్టీ స్టార్‌ క్యాంపినియర్‌ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన పోకల జానయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాంగ్రెస్‌ పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఎంపీ ఆ కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం నల్లగొండ పట్టణ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌ రెడ్డి గ్రామానికి వెళ్లి జానయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.50వేల నగదును జానయ్య భార్య జానకమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్‌, మాడుగులపల్లి జెడ్పిటిసి పుల్లెంల సైదులు, నాయకులు పాదూరి శ్రీనివాస్‌ రెడ్డి, ఎంపీటీసీ ఎల్లయ్య, చింతకుంట్ల సుదర్శన్‌ రెడ్డి, మండల యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు బద్దం సుధీర్‌, వార్డు సభ్యులు సంజీవ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి రూ.20 వేల సాయం

తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన ఎండి నేహా తబుస్సుమ్‌ వివాహం నిశ్చయం కాగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌ ఆ కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌ రెడ్డి స్థానిక కాంగ్రెస్‌ పార్టీ నాయకులతో కలిసి సోమవారం నేహా ఇంటికి వెళ్లి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ తిప్పర్తి మండల అధ్యక్షుడు జూకూరి రమేష్‌, జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, నాయకులు పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్లయ్య, మండల యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు బద్దం సుధీర్‌, హషం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట భూనిర్వాస్తుల ధర్నా

నవతెలంగాణ-మర్రిగూడ

ఏడేళ్లు కావస్తున్న నేటికీ ఎలాంటి పరిహారం అందలేదని సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తాసిల్దార్‌ కార్యాలయం ఎదుట శివన్నగూడ రిజర్వాయర్‌ భూ నిర్వాసితులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గ్రామాలకు ఇన్చార్జ్‌ లుగా ఉన్న ఎమ్మెల్యేలు,మంత్రులు భూనిర్వాస్తులకు తగిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చి,నేడు ముఖం చాటేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కూడా ధర్నా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లభ కేశవ గౌడ్‌, నాగిళ్ల మారయ్య, సంక బుడ్డి మల్లేష్‌, సంక బుడ్డి శ్రీను,బుడ్డి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సహాయ కార్యదర్శిగా వెంకటరమణ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్‌

2023 - 25 సంవత్సరానికి తెలంగాణ ట్యాక్స్‌ ప్రాక్టీస్‌ రాష్ట్ర అసోసియేషన్‌ సహాయ కార్యదర్శిగా నకిరేకల్‌ పట్టణానికి చెందిన ఉప్పల వెంకటరమణ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు కే నర్సింగరావు తెలిపారు. సోమవారం వెంకటరమణ విలేకరులతో మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్‌ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

'కార్యకర్తలకు అండగా ఉంటా'

నవతెలంగాణ-నకిరేకల్‌

కాంగ్రెస్‌ పార్టీలో పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కుంటున్న పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్నానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. సోమవారం యూత్‌ కాంగ్రెస్‌ నాయకుడు ఆవుల వేణు వివాహం కోసం రూ.50 వేలు, సీనియర్‌ నాయకుడు మహబూబ్‌ అలీ కుమారుడు నసీర్‌ చదువుకోసం రూ.10వేలు, సోషల్‌ మీడియా కో ఆరినేటర్‌ మజీద్‌ కుమారుడు రెహ్మాన్‌ చదువుకోసం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుంచి నకిరేకల్‌ నియోజకవర్గంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి సుంకరబోయిన నర్సింహ యాదవ్‌, పార్టీ సీనియర్‌ నాయకులు, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కర్నాకర్‌ రెడ్డి, పల్‌ రెడ్డి ఉపేందర్‌ రెడ్డి, మాజిద్‌, కందికంటి నాగబాబు, మాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్‌

నవతెలంగాణ-నాగార్జునసాగర్‌

హాలియా మండలం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్‌ చేసి సంబంధిత డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్టు సాగర్‌ ఎస్సై సంపత్‌ తెలిపారు. అదేవిధంగా పట్టుకున్న రెండు ట్రాక్టర్లలో ఒకరు మైనర్‌ డ్రైవింగ్‌ చేస్తున్నట్లు అతనిపై కూడా కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎవరైనా మైనర్లు వాహనాలు నడిపినట్లైతే వాహనదారులపై తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా సాయికుమార్‌

నవతెలంగాణ-హాలియా



హాలియాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం సమావేశంలో హాలియాకు చెందిన కుకుడాల సాయికుమార్‌ నల్లగొండ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌గా రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా సాయి కుమార్‌ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులుయాదవ్‌, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్‌, సైదులు, ఎల్లయ్య, రాజేష్‌, భాస్కర్‌ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ నేత కేఆర్‌ వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్‌



నకిరేకల్‌ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత కల్లు రామచంద్ర రెడ్డి 39వ వర్ధంతి పురస్కరించుకొని సిపిఎం, కేఆర్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కోర్టు ఆవరణలో ఉన్న స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ నకిరేకల్‌ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి కెఆర్‌ ఎనలేని సేవ చేశాడని కొనియాడారు. ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్‌, కె.ఆర్‌ ట్రస్ట్‌ అధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి, సీనియర్‌ నాయకులు యాట నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, శాలిగౌరారం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, నాయకులు ఒంటిపాక కృష్ణ, బహు రోజు ఇందిర, పన్నాల శశికళ పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు పరిశీలన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్క్‌ మన ఊరు మన బడి పనులను సోమవారం మున్సిపల్‌ చైర్మెన్‌ తిరునగరు భార్గవ్‌ పరిశీలించారు. సామాజిక మాధ్యమంలో "మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు" అనే అంశంపై మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్‌తో కలిసి సందర్శించి నిర్మాణం అవుతున్న మూత్రశాలలను పరిశీలించారు. వారంలోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ శంకర్‌ను ఆదేశించారు. వంటగది, తరగతి నిర్మాణాలను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులు వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరుచుటకు ఆధునిక బోధనా పద్ధతులు అవలంబించాలన్నారు. పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేయుటకు సహకరిస్తానని తెలిపారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్‌, ప్రధానోపాధ్యాయులు ఏ.కురువ, కాంట్రాక్టర్‌ శంకర్‌నాయక్‌, కౌన్సిలర్‌ ఖాదర్‌, రామ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్‌

విద్యాశాఖలో భాగమైన సర్వ శిక్ష కేజీబీవీ, యూఆర్‌ఎస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమం టైం స్కేల్‌ అమలు చేసి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌ ఎదుట తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష, యూఆర్‌ఎస్‌లను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్‌ చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. ఈ ధర్నాలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచర్ల మహేందర్‌, జిల్లా జేఏసీ అధ్యక్షులు తిరందాసు సంతోష్‌ కుమార్‌, జిల్లా సిఆర్‌పిఎస్‌ అధ్యక్షులు ముల్లారి కృష్ణ, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి ధారా వెంకన్న, జిల్లా గౌరవ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

చదువు కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్‌



కాంగ్రెస్‌ పార్టీ మండల సోషల్‌ మీడియా కోఆర్డినేటర్‌ అబ్దుల్‌ మజీద్‌ కుమార్‌రెడ్డి చదువు నిమిత్తం రూ. 10 వేలు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్‌ సుంకరబోయిన నర్సింహ యాదవ్‌, పార్టీ సీనియర్‌ నాయకులు, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కర్నాకర్‌ రెడ్డి, పల్‌ రెడ్డి ఉపేందర్‌ రెడ్డి, మాజిద్‌, కందికంటి నాగబాబు, మాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహకు పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్‌ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ తండ్రి గుడిపాటి ముత్యాలు ఇటీవల మరణించారు. సోమవారం నకిరేకల్‌ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం లక్ష్మీ నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం సీనియర్‌ నాయకులు అద్దెల లింగారెడ్డి, కాటం వెంకటేశం, కొండ కింది వెంకటరెడ్డి, గుత్త సతీష్‌రెడ్డి, గుత్త యాదగిరిరెడ్డి, కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాయుద్ధ నౌక గద్దర్ యాది సభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజా యుద్ధ నౌక గద్దర్ యాది సభ ఆహ్వాన కరపత్రికను టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య సోమవారం వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు నకిరేకల్ తుంగతుర్తి నియోజకవర్గాల ప్రజల ఆధ్వర్యంలో ఈ నెల 9న నకిరేకల్ మెయిన్ సెంటర్లో నిర్వహించే గద్దర్ అన్న యాది సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ప్రతినిధి సుంకరబోయిన నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కర్ణాకర్ రెడ్డి, నాయకులు చనగోని రాజశేఖర్ గౌడ్ , వంటెపాక ప్రసాద్ , వంటెపాక నక్షత్ , యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆవుల వేణు , గద్దరన్న యాది సభ కార్యవర్గ సభ్యులు దేవరకొండ మస్తాన్, శానాల రవిందర్‌రెడ్డి , చర్లపల్లి మనోజ్ గౌడ్, కందికంటి నాగబాబు, మాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడవత్ రవినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. అనంతరం డీటీ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా పెళ్లి అయిన వారు పిల్లలు పుట్టిన ఇప్పటి వరకు రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలు అందటం లేదని తెలిపారు. తక్షణమే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివై ఎఫ్ఐ నాయకులు పథాని శ్రీను, నాగేంద్రప్రసాద్, పల్లా బిక్షం, యేసు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలోని 8వ వార్డు చెందిన కుక్కల కిరణ్ అనారోగ్యంతో మరణించారు. సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యాన్ని కల్పిస్తూ కుటుంబానికి నేను అండగా ఉంటా అంటూ వాళ్ల కుమారులను చదివించే బాధ్యత తనే తీసుకుంటానని, ఉన్నత చదువులకు కావలసిన ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎద్దులపూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్, ఎంపీటీసీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రానికి చెందిన పగిడిమర్రి సైదయ్య, ముత్తమ్మ దంపతుల కుమారుడు పగిడిమర్రి వెంకటేశ్వర్లు ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పగడాల సైదులుయాదవ్ మృతుని తల్లిదండ్రులను ఓదార్చి వారికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. యువత ఆత్మహత్యలకు చేసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలించవద్దని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విద్యా కమిటీ చైర్మెన్ ఇరిగి నాగయ్య, ఇరిగి శ్రీను, అనుముల శ్రీను, హమాలి కార్మికులు శ్రీను, కొచ్చర్ల కోటేష్, పిట్టల కొండల్, అనుముల చిన్ని, అనుముల ఏసు, ఇరిగి శ్రీను, కూరాకుల మహేందర్, అనుముల మింటు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని పెద్దవూర మండల ఎమ్మార్వో సరోజా పావని అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ రజనీకాంత్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ అభియాన్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని ఆలగడపలో పోషణ అభియాన్ మాసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి సూపర్ వైజర్ రాధిక మాట్లాడుతూ పోషకాహారం కలిగిన పండ్లు, కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ సోని, కృష్ణవేణి ఆరోగ్య సిబ్బంది ప్రభాకర్, స్వరూప, మంగమ్మ, విజయ, సుజల ఆశ కార్యకర్త గీత పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మునుగోడు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు అన్నారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టే సమ్మె నోటీసును మండల ఇన్చార్జి తాసిల్దార్ నేలపట్ల నరేష్‌కు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నీరుడు రాజ్యలక్ష్మి, దమయంతి సత్తెమ్మ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్లో మల్లేష్, వ్యాసరాని వీరయ్య, దోటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా చూడాలి

•మంత్రి తన్నీరు హరీష్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారుల తో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్. కర్ణన్ జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రైతు రుణమాఫీ, ఆసరా ఫించన్,కారుణ్య నియామకాలు, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి , జీఓ 59 వంటి పలు అంశాలపై మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.

కలెక్టర్ సమీక్ష..

అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ చర్చించారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతు రుణమాఫీ పై అధికారుల ద్వారా ఎప్పటి కప్పుడు సమీక్షించి రుణ మాఫీ రైతు కు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. సంపదమనాలు, హరితహారం లక్ష్యాలను త్వరలో పూర్తి చేయాలని డి.అర్.డి. ఓ కు సూచించారు. వృద్ధాప్య, వితంతు, మొదలగు పించన్దారుల వివరాలు, పంపిణీ కై తీసుకుంటున్న చర్యలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు ప్రతిరోజు రిపోర్టులను పంపించాలని ఆదేశించారు. బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందించే ఆర్థిక సహాయం కొరకు లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ది దారులకు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 80 ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్, అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా స్పాన్సర్ షిప్ కార్యక్రమం కింద ఆర్థిక చేయూత పొందుటకు అర్హులైన బాలల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి చదువుకుంటున్న బాలలై ఉండాలని, కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన బాలలు, ఇతర కుటుంబ సభ్యులతో జీవిస్తున్న బాలలు, తల్లిదండ్రులు ప్రాణాపాయ వ్యాధి, లేక అంగవైకల్యానికి గురై పిల్లలను శారీరకంగా, ఆర్థికంగా పెంచలేని నిస్సహాయక పరిస్థితిలో ఉన్న వారి పిల్లలు, ఇతర ఆదరణ సంరక్షణ అవసరమైన పిల్లలు, వితంతు లేదా విడాకులు తీసుకున్న లేదా కుటుంబం నుండి దూరమైన, వదిలేసిన తల్లి పిల్లలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ఐసిడిఎస్ కార్యాలయాలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో సంప్రదించాలని తెలిపారు.

ఆశాల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం నల్గొండ జిల్లా ఆశా కార్యకర్తల సర్వసభ్య సమావేశము టీఎన్జీవోస్ భవన్ లో ఆశ కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు సైదమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆశల సమస్యలను మంత్రి హరీష్ రావు దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కొండలరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్ కుమార్, జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, కోశాధికారి మేడి జయరావు, జిల్లా ఉపాధ్యక్షులు జె. శేఖర్ రెడ్డి, ఆశా కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రానికి చెందిన పగిడిమర్రి సైదయ్య, ముత్తమ్మ దంపతుల కుమారుడు పగిడిమర్రి వెంకటేశ్వర్లు ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఎమ్మెల్యే నోముల భగత వెంకటేశ్వర్లు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు శాగం అంజిరెడ్డి, దేవస్తాన కమిటీ చైర్మెన్ నాగెండ్ల వెంకట్ రెడ్డి ,మండల రైతు అధ్యక్షుడు పగడాల పెద్దిరాజు .తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ దశరథ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆవుల అనసూర్య నోముల విజయ, పంతంగి యాదమ్మ, కొంపెల్లి అండాలు, మేడి జ్యోతి, ఏర్పుల శ్యామల,చిట్యాలజయమ్మ,జిట్టగంగమ్మ,జిట్టా మానెమ్మ,మేడి అనూష తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-డిండి



విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన డిండి మండలం గోనకొల్లు గ్రామంలో సోమవారం జరిగింది. వివరాలు గోనకొల్లు గ్రామానికి చెందిన విభూది ఎల్లస్వామి అనే రైతు తన ఆవు, ఎద్దులను గ్రామం వద్ద మేపుతుండగా ఎద్దు మేస్తూ ట్రాన్స్ ఫార్మర్ దగ్గరకి వెళ్ళగా కరెంట్ షాక్ తాగి అక్కడికక్కడే మరణించింది. తనకున్న ఆవు, ఎద్దులతో వ్యవసాయం సాగిస్తూ జీవనోపాధి నడుపుతున్న తనకు ఎద్దు మరణించడం వల్ల వ్యవసాయం చేయలేక జీవితం బజార్లో పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరణించిన ఎద్దు సుమారు 70 వేల వరకు నష్టం జరిగిందని ఆయన వాపోయారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి తనకు జరిగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కర్ణన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా ఏర్పాటు చేస్తూ గత సంవత్సరం డిసెంబర్ 2న రాష్ట్ర ప్రభుత్వం జీవో 34 విడుదల చేసిన అమలు జరగలేదని తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రం గా ఏర్పాటు చేయాలని కోరారు. వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, ఆసరా పెంచను 6 వేలకు పెంచాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో విహెచ్ పిఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్య రెడ్డి, జిల్లా నాయకులు బొడ్డు సైదులు, పెరమళ్ళ రవి, ఎస్.రమేష్, గబ్బర్ బాయ్, మౌలానా, సిద్దవాలి, శీను, మహిళా నాయకురాలు రామేశ్వరి, రమవతి, వాలి, లక్ష్మి, నీలమ్మ, సరిత, రమణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్టు ఉద్యోగుల పెన్‌డౌన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని ప్రధాన డిమాండ్‌తో నిర్వహించిన పెన్‌డౌన్, చాక్ డౌన్ కార్యక్రమంలో భాగంగా ఎంజీ యూనివర్సిటీ 43 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో స్పందించి దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి డిగ్రీ, జెఎల్‌లను క్రమబద్ధీకరించిన తీరుగా యూజీసీ నిబంధనల ప్రకారమే తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, రవీందర్‌రెడ్డి, డాక్టర్ పండరయ్య, అమరేందర్, డాక్టర్ శంకరాచారి, మౌనిక ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.